పైగామ్ ఎ హిదాయత్

సంపుటి: 4 సంచిక: 8 ఆగష్టు 2016 వెల: 20/-

పర్యవేక్షకులు

మౌలానా ముహమ్మద్ అబ్దుల్ ఖవీ

సంపాదకులు

ముహమ్మద్ ఉమర్ ఫారూఖ్

మీ సలహాలు, సందేహాలు,
ఫిర్యాదుల కొరకు సంప్రదించండి

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony,
Saidabad, Hyderabad - 500059.
Phone: 9030557865

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు

Ac. no:035210011034204
MOHD ABDUL QAVI,
ANDHRA BANK,
MALAKPET BRANCH
IFSC Code: ANDB0000352

www.paighamehidayath.tk

విషయ సూచిక:

ప్రత్యేక వ్యాసం:

భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లిం మహిళల పాత్ర 5

ఖుర్ఆన్ సందేశం:

సూరే హుజ్‌రాత్ 16

హదీస్ సందేశం:

వినమ్రత-కారిన్యం 19

ఆదర్శమూర్తి:

మక్కా విజయం 23

వనితావని:

హజ్రత్ ఉమ్మే కుల్‌సూమ్ (ర.జి) 26

నియమ-నిబంధనలు:

వజూ యొక్క ఆదాబ్ 28

ఫెహ్‌రిస్తే మజామీన్

దర్సే ఖుర్ఆన్:

సూరే హుజ్‌రాత్ 33

దర్సే హదీస్:

నర్మీ ఔర్ దురుష్ఠ ఖూయీ 36

దర్సే సీరత్:

ఫత్హే మక్కా 40

గోషె ఎ ఖవాతీన్:

హజ్రత్ ఉమ్మే కుల్‌సూమ్ (ర.జి) 43

దర్సే ఫిఖ్హ్

ముస్తహబ్బాత్ ఓ మక్రూహాతే వజూ 46

సవాలో జవాబ్

క్యా ఇన్‌షూరెన్స్ కరానా జాయజ్ హై? 49

పత్రికలో రచయితలు వ్యక్తం చేసే అభిప్రాయాలు వారి స్వంతం. వారితో పత్రిక యాజమాన్యం, సంపాదకుడు ఏకీభవించవలసిన అవసరం లేదు.

ప్రత్యేక వ్యాసం:

భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లిం మహిళల పాత్ర ....

భారతదేశ చరిత్రలో స్వాతంత్ర్యోద్యమం మహోజ్వల ఘట్టం. భారతీయుల పోరాటపటిమకు, త్యాగనిరతికి, నిరుపమాన దేశభక్తికి ఈ ఉద్యమం ఒక నిలువుటద్దం. ఈ పోరాటాన్ని సుసంపన్నం చేసేందుకు జాతి, మత, కుల, ప్రాంతీయతలను విస్మరించి భారతీయులంతా ఏకోన్ముఖంగా ఆత్మార్పణలకు పోటీపడటం అపూర్వం. ఒకే నినాదం, ఒకే లక్ష్యంతో ఒకే మాటగా ఒకేబాటగా కోట్లది ప్రజానీకం ముందుకు సాగడం ప్రపంచ చరిత్రలోనే అరుదైన మహత్తర సంఘటన.

ఈ పోరాటానికి భారతదేశపు అతిపెద్ద అల్పసంఖ్యాకవర్గమైన ముస్లిం సమాజం తనదైన భాగస్వామ్యాన్ని అందించింది. ముస్లిమేతర సాంఘిక జనసమూహాలతో మమేకమై ఆది నుండి స్వాతంత్ర్యసమరంలో తన విద్యుక్త ధర్మాన్ని నిర్వర్తించింది. అపూర్వ త్యాగాలతో, అసమాన బలిదానాలతో భారతీయ ముస్లింలు మాతృభూమి విముక్తి పోరాటంలో పునీతులయ్యారు.

ఆ మహోజ్వల త్యాగమయ చరిత్ర పలు కారణాల మూలంగా మరుగున పడిపోయింది. బ్రిటీష్ పాలకులు తమ పాలనను సుస్థిరం చేసుకునేందుకు 'విభజించు-పాలించు' కుటిల నీతిని అమలుపర్చి భారతీయులను మతం పేరుతో హిందువులు-ముస్లింలుగా విభజించడంలో కృతకృత్యులయ్యారు. ఆ తరువాత భారత విభజనకు దారితీసిన పరిస్థితులు, ఆ సందర్భంగా జరిగిన దారుణాలు, పొరుగుదేశంగా ఏర్పడిన పాకిస్తాన్‌తో జరిగిన కయ్యాలు, యుద్ధాలు, వివాదాలు స్వాతంత్ర్యోద్యమ కాలంనాటి హిందూ-ముస్లింల ఐక్యతకు చిచ్చుపెట్టాయి. భారత విభజనానంతర పరిణామాల వలన అపరాధ భావనకు గురిచేయబడిన ముస్లిం సమాజం సుషుప్తావస్థలోకి నిష్క్రమించింది.

ఆ తరువాత వివిధ కారణాలు, వివిధ శక్తుల స్వార్థపరరాజకీయ దుశ్చర్యల మూలంగా మనగడ్డ మీద సాగిన మత కలహాలు, అసత్యాలు, అర్థసత్యాల ఆధారంగా సృష్టించి పెంచి పోషించబడిన మత విద్వేషాలు ప్రజల మధ్య మానసిక విభజనకు ప్రధాన కారణమయ్యాయి. ఈ వాతావరణంలో ప్రజల మత మనోభావాలను రెచ్చగొట్టి మతం పేరుతో మనుషులను చీల్చి, రాజకీయ ప్రయోజనాలను సాధించదలచిన మతోన్మాద రాజకీయశక్తులు, వ్యక్తులు ఈ చీలికను అగాధంగా మార్చాయి.

ప్రజలకు చేరువకాని సమాచారం

ఆ కారణంగా బ్రిటీషర్ల బానిసత్వం నుండి మాతృభూమిని విముక్తం చేసేందుకు సాగిన సుదీర్ఘ పోరాటచరిత్రలో ముస్లిం సమాజం త్యాగాలు మరుగున పడిపోయాయి. చరిత్ర గ్రంథాలలో ముస్లిం యోధులు చాలా వరకు కన్పించరు.

ఆంగ్లేయులు ఆరంభించిన కుయుక్తులను ఆదిలోనే గ్రహించి వారిని ఎదిరించి బ్రిటీష్ వ్యతిరేక పోరాటాల చరిత్ర గ్రంథంలోని ప్రప్రథమ పుటను తన సొంతం చేసుకున్న **"నవాబ్ సిరాజుద్దౌలా"**కు మా సలామ్. (1733-1757)

అక్కడక్కడా ఒకరిద్దరు కన్పించినా అనన్య సామాన్యమైన వారి త్యాగాలు, అతి సాధారణ స్థాయి వివరణలతో వర్ణనలతో సరిపెట్టబడ్డాయి. ప్రాచుర్యంలో ఉన్న చరిత్ర గ్రంథాలలో ముస్లింల వీరోచిత గాధలు సరైన స్థానం పొందలేకపోయాయి. ఆయా కథనాలు సామాన్య చరిత్ర గ్రంథాలలోగాని, పాఠ్య పుస్తకాలలోగాని చోటు చేసుకోలేదు. ఫలితంగా భవిష్యత్తు తరాలకు అమూల్య సమాచారం అందకుండా పోయింది.

సామాన్య చరిత్ర గ్రంథాల ద్వారా తేలిగ్గా సమాచారం లభించే అవకాశం లేనందున, కళా రూపాలకు, సాహిత్య ప్రక్రియలకు, ప్రచార మాధ్యమాలకు ముస్లింల శ్లాఘనీయ త్యాగ చరితలు కథా వస్తువు కాలేకపోయాయి. అందువలన ముస్లింల త్యాగాలు, ఆనాటి వీరోచిత పోరాట ఘట్టాలు జనబాహుళ్యంలోకి వెళ్ళకపోవడంతో ఆయా చారిత్రక విశేషాలు, విశిష్ట సంఘటనలు, ఉత్తేజపూరిత కథనాలు, వ్యక్తిగత-సమష్టిగత త్యాగాలు ఆ తరువాతి తరాలకు అందలేదు.

ఈ పరిణామాలే భారతదేశంలోని హిందూ-ముస్లిం జనసమూహాల మధ్య సద్భావనకు, సదవగాహనకు ఆటంకంగా మారి క్రమక్రమంగా ఆయా జనసముదాయాల మధ్యన మానసిక ఎడం మరింతగా ఏర్పడటానికి ప్రధాన కారణమయ్యాయి. ఈ అగాధాన్ని మరింత పెంచి ఒక సాంఘిక జనసమూహానికి తామే ఏకైక ప్రతినిధులుగా ప్రకటించుకుని రాజ్యమేలాలని ఆశిస్తున్న మతోన్మాద రాజకీయ స్వార్థపర శక్తులు-వ్యక్తులు ఈ అవాంఛనీయ వాతావరణాన్ని వినియోగించు కుంటున్నాయి.

పురుషులకు దీటుగా మహిళలు

భారత స్వాతంత్ర్య సమరోజ్వల చరిత్రలో ముస్లిం మహిళలు కూడా పురుషులతో దీటుగా తమదైన వీరోచిత పాత్ర నిర్వహించారు. ఆ త్యాగాలు కూడా పలు కారణాల మూలంగా మరుగున పడిపోయాయి. మతపరమైన ఆచార సంప్రదాయాల పట్ల ముస్లిం మహిళలలో ఉన్న కట్టుబాటు, ముస్లిం మహిళలు అనుసరించే పర్దా పద్ధతి వారిని గడప దాటనివ్వవన్న సాధారణ అపోహల కారణంగా ముస్లిం మహిళల త్యాగమయ చరిత్ర వైపు అటు చరిత్రకారులు గాని ఇటు సామాన్య ప్రజానీకంగాని దృష్టి సారించటమే గగనమైపోయింది. అందువలన చరిత్రకారుల అన్వేషణకు 'స్వాతంత్ర్యోద్యమంలో ముస్లిం మహిళల పాత్ర' చాలా వరకు వస్తువు కాలేకపోయింది. ఈ మేరకు దశాబ్దాలుగా సాగిన విస్మరణ ఫలితంగా విముక్తి పోరాటంలో ముస్లిం మహిళల అరుదైన పాత్ర చరిత్ర పుటలలో బందీగా మిగిలిపోయింది.

మాతృభూమి స్వేచ్ఛా స్వాతంత్ర్యాల కోసం ముస్లిం మహిళలు ఆత్మబలిదానానికి సిద్ధపడిన దృష్టాంతరాలున్నాయి. విముక్తి పోరాట మైదానంలో శత్రువును సవాల్ చేసిన వీర వనితల చరిత్రలున్నాయి. పురుషులకు ధీటుగా వనితలు సాగించిన సాహసోపేత సంఘటనలున్నాయి. ఆ చారత్రిక ఘట్టాలన్నిటిని ఈనాడు బహిర్గతం చేయాల్సి ఉంది.

ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామంలో

ప్రథమ స్వాతంత్రసమరంలో ప్రధాన పాత్ర

అమర్యాదకర బానిస బ్రతుకు బ్రతికేకంటే శిరస్సులమీద రక్త ధారలను కురిపిస్తున్న యుద్ధమేఘాల క్రింద మరణించటం ఎంతో మేలు అంటూ దేశం కోసం పోరాడుతూ భారత దేశ చరిత్రలో యుద్ధ భూమిలో ప్రాణాలు విడిచిన ఏకైక రాజుగా నిలిచిన "టీపూ సుల్తాన్ షహీద్"కు మా సలామ్
(1750-1799)

వహించిన ముస్లిం సమాజానికి చెందిన స్త్రీలు తమ అపూర్వ త్యాగాలతో, ఆత్మార్పణలతో చరిత్ర పుటలను ఎరుపెక్కించారు. అటువంటి వారిలో అవధ్‌రాణి **బేగం హజరత్ మహల్** అగ్రగామి. బ్రిటీష్ పాలకులు కుయుక్తులతో ఆమె భర్త నవాబ్ వాజిద్ అలీషాను అరెస్టు చేసి అవధ్‌ను స్వాధీనం చేసుకున్నారు. మాతృభూమి పరుల పాలవడంతో ఆగ్రహించిన ఆమె ప్రజల అండదండలతో బ్రిటీష్ సైన్యంపై విరుచుకుపడి తిరిగి తన రాజ్యాన్ని సొంతం చేసుకున్నారు. పదమూడు సంవత్సరాల తన బిడ్డడు బిర్జిస్ ఖదీర్‌ను నవాబుగా ప్రకటించి అతని సంరక్షకురాలిగా బాధ్యతలు చేప్టారు. స్వదేశీ పాలకులను, ప్రముఖులను, ప్రజలను ఐక్యపర్చారు. పరిపాలనలో శక్తిసామమర్థ్యాలను బట్టి హిందూ-ముస్లింలకు స్థాయి కల్పించారు.

బ్రిటీష్ సైనికదళాల పడగ నీడలో కూడా సాహసంతో 14 మాసాల పాటు వలస పాలకుల ఎత్తులను చిత్తుచేస్తూ, సమర్థవంతమైన పాలన సాగించారు. బేగంపై కత్తి గట్టిన బ్రిటీష్ పాలకులు అవధ్‌ను అపార సైనిక బలగాలతో ముట్టడించినా, ఏమాత్రం అధైర్యపడక స్వయంగా రణరంగ ప్రవేశం చేసి, తన సైనిక దళాలను ముందుకు నడిపి వీరోచితంగా ఆమె పోరాడారు. భారీ సంఖ్యతో, ఉన్నత సైనికాధికారుల బృందంతో లక్నోను చుట్టుముట్టిన ఈస్ట్ ఇండియా సైనికమూకలను ఎదుర్కొనటం కష్టతరమైన తరుణంలో, తిరిగి దాడి చేసేందుకు తాత్కాలికంగా యుద్ధరంగం నుండి వైదొలిగిన ఆమె తన సహచరులు-అనుచరులతో నేపాల్ పర్వతాల్లోకి నిష్క్రమించారు. ఆ అడవుల్లో కాన్పూరు ప్రభువు నానాసాహెబ్, మొగల్ రాకుమారుడు ఫిరోజ్ షా లాంటి యోధులను కలసి ఆంగ్లేయుల మీద పోరు సాగించేందుకు తన బలగాలను మళ్ళీ సమీకరిస్తూ, ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటూ చివరకు 1879లో నేపాల్ అడవుల్లో సామాన్య మహిళగా బేగం హజరత్ మహల్ కన్నుమూశారు.

ప్రథమ స్వాతంత్ర్య సమరంలో బేగం హజరత్ మహల్ చూపిన సాహసోపేత బాటన నడిచిన మహిళలు పలువురున్నారు. ఆనాటి పోరాటంలో ప్రాణాలను సైతం పణంగా పెట్టి శత్రువును మట్టు పెట్టేందుకు కదనరంగానికి కదలిన వారిలో **బేగం అజీజున్** ఒకరు. మాతృభూమి పట్ల అపార ప్రేమాభిమానాలు గల ఆమె ప్రభుభక్తి పరాయణురాలు. కాన్పూరు అధినేత నానాసాహెబ్ తిరుగుబాటు శంఖారావాన్ని పూరించగానే నానాసాహెబ్ పక్షాన ఆమె కూడా యుద్ధరంగ ప్రవేశం చేశారు. స్వయంగా శత్రుసైన్యాలను ఎదుర్కొన్నారు. సైనిక పాటాలాలను, గూఢచారి దళాలను, ఆయుధాలు, ఆహారం అందించే బృందాలను నేర్పుతో ఏర్పాటుచేసి నానాసాహెబ్ సాగించిన పోరుకు తోడ్పడ్డారు. చివరి వరకు పోరాడుతూ యుద్ధభూమిలో గాయపడి శత్రువు చేత చిక్కారు. శత్రువు క్షమాభిక్ష ప్రకటించినా, తనకు ప్రాణం కంటే మాతృభూమి విముక్తికై సాగుతున్న పోరాటం ప్రధానమని ప్రకటిస్తూ, ఈస్ట్ ఇండియా కంపెనీ సైనిక దళాల తుపాకి గుండ్లకు ఎదురు నిలిచి వీరమరణం పొందారు.

అజీజున్ మార్గాన సాగిన మరొకరు 60 సంవత్సరాల అనామిక. ఆమె పేరేమిటో తెలియదు. ఆమె ఎల్లవేళల ధరించే పచ్చరంగు దుస్తుల వలన

బ్రిటీషు సైన్యానికి చుక్కలు చూపించి వారిని ప్రాణాలతో పట్టుకొచ్చినా, వారి శిరస్సును ఖండించి తెచ్చినా 50,000 రుపాయిల నజరానా ఇస్తామనని ప్రకటించేట్లు చేసిన ప్రథమ స్వాతంత్ర్యోదయమ హీరో **"మౌల్వీ అహ్మదుల్లాహ్ షాహ్ ఫైజాబాదీ"**కు మా సలామ్. (1787-1858)

ఆమె వచ్చరంగు దుస్తుల మహిళగా ఖ్యాతిగాంచారు. గెరిల్లా పోరాటం సాగించిన ఆమె బ్రిటీష్ సైనికదళాలలో భయోత్పాతం సృష్టించారు. పలు మెరుపు దాడులతో ఈస్ట్ ఇండియా కంపెనీ సైనిక స్థావరాలలో ఆమె కలకలం సృష్టించారు. ఆ క్రమంలో చివరి వరకు సాగిన ఆమె గాయపడిన తరువాత గాని పట్టుబడలేదు. ఆమెను భారీ బందోబస్తుతో అంబాలాలో గల బ్రిటీషు సైనిక స్థావరానికి పంపారు. ఆమెను అంబాల పంపుతూ, ఈ వృద్ధురాలు బహు ప్రమాదకారి... జాగ్రత్త, అంటూ అక్కడి అధికారులను హెచ్చరిస్తూ ప్రత్యేకంగా లేఖ రాసి, ముందు జాగ్రత్తల గురించి ఆంబాలలోని సైనికాధికారులను హెచ్చరించారంటే ఆ పచ్చదుస్తుల మహిళ ఎంతటి ఘటికురాలో ఊహించవచ్చు.

ఈ విధంగా శత్రువును సాయుధంగా ఎదుర్కొన్న మహిళలు, సాయుధ తిరుగుబాటు దళాలను ప్రోత్సహించిన వారు, ఆశ్రయం కల్పించి ఆదుకున్న మహిళలు ఎందరో ఉన్నారు. ఈ కోవలో మాత్ర మృదేశ విముక్తి కోసం ఉరిని కూడా లెక్కచేయని సాహసి **హజీబా బేగం**, ఝాన్సీ రాణి వెన్నంటి నిలచి పోరాడి ప్రాణాలర్పించిన **ముందర్**, బ్రిటీషు సైనిక మూకలను సాయుధంగా ఎదుర్కొన్న ధైర్యశాలి **బేగం రహీమా**, తిరుగుబాటు యోధుల క్షేమం కోరుతూ సజీవదహనమైన **అస్గరి బేగం**, సాయుధంగా ఆంగ్ల సైన్యాలను నిలువరించిన **బేగం జమీలా**, కత్తిపట్టి కదనరంగాన శత్రువును సవాల్ చేసిన సాహసి బేగం **ఉమ్దా** తదితరులు ఎందరో ఉన్నారు.

చరిత్ర నమోదు ప్రకారం ఆనాడు ఇతర సాంఘిక జనసముదాయాల తోపాటుగా వందలాది ముస్లిం మహిళలు కాల్చి వేయబడ్డారు. సజీవ దహనమాయ్యారు. ఉరితీయబడ్డారు. అవమానాలకు, అత్యాచారాలకు గురయ్యారు. ఈ మేరకు అలనాటి మహిళామనుల త్యాగమయ పోరాట చరిత్రకు సంబంధించిన సమాచారాన్ని బ్రిటీష్ అధికారుల డైరీలు, లేఖలు బహిర్గతం చేస్తున్నాయంటే, ఆ వీరనారీమణుల త్యాగాలు ఎంతటి మహత్తరమైనవో అర్థం చేసుకోవచ్చు.

జాతీయోద్యమంలో

ప్రథమ స్వాతంత్ర్యసమరం రగిల్చిన స్వాతంత్ర్య కాంక్ష లక్షలాది మహిళలను స్వాతంత్ర్యోద్యమం వైపు నడిపింది. పూర్వీకుల అసమాన పోరాటాలను వారసత్వంగా స్వీకరించిన ముస్లిం మహిళలు ఆంగ్ల ప్రభుత్వానికి వ్యతిరేకంగా పోరుబాటన సాగారు. 1906 నాటి స్వదేశీ ఉద్యమంతో ఆరంభమై ఖిలాఫత్ ఉద్యమం ద్వారా పెద్ద సంఖ్యలో జాతీయోద్యమంలో అడుగు పెట్టారు. ఈ సందర్భంగా ఖిలాఫత్ కమిటీ, జాతీయ కాంగ్రెస్ నిర్వహించిన సహాయ నిరాకరణోద్యమం, విదేశీవస్తు బహిష్కరణ, మద్యపాన నిషేధం లాంటి పలు కార్యక్రమాలతోపాటుగా చివరకు బ్రిటీష్ పాలకులను మనగడ్డ మీద నుండి తరిమివేసే వరకు సాగిని ప్రతి పోరాట రూపంలో కూడా తమదైన బృహత్తర పాత్ర నిర్వహించి, తమ అపూర్వమైన త్యాగాలతో మాతృభూమి రుణం తీర్చుకున్నారు.

బ్రిటీష్ పాలకుల దమననీతి, నిర్బంధాలకు భీతిల్లకుండా జాతీయోద్యమబాటలో నడిచిన స్త్రీలలో **బీబి అమ్మ**కు తొలి స్థానం లభించగలదు. బీబి అమ్మ అసలు పేరు **ఆబాదీ బానో బేగం**

కాగా బీబి అమ్మగా జాతీయోద్యమంలో చిరస్మరణీయ ఖ్యాతి గడించారు. అనితర సాధ్యమైన సాహసంతో, అద్భుతమైన ప్రసంగాలతో, ఆదర్శవంతమైన నేతృత్వంతో ఖిలాఫత్-సహాయ నిరాకరణ ఉద్యమం కోసం దేశమంతా తిరిగి ఆమె నిధులను సమకూర్చారు. ఈ నిధులే ఆనాడు భారత పర్యటన గావించిన గాంధీజీకి ఉపయోగపడ్డాయి. **'ఈ దేశపు కుక్కలు పిల్లులు కూడ బ్రిటీష్ బానిస బంధనాలలో ఉండడానికి వీలులేదు'** అని గర్జించిన ఆమె హిందూ-ముస్లింల ఐక్యతకు చివరి వరకు కృషి సల్పారు. జాతీయోద్యమకారులంతా వృద్ధురాలైన తనను 'అమ్మ' అని పిలుస్తూ గౌరవిస్తున్నందున తన బిడ్డల ఎదుట తనకు పర్దా అక్కరలేదని ప్రకటించి, పర్దాలేకుండా బహిరంగ సభలలో ప్రసంగించిన సాహసి ఆబాది బానో బేగం. పండు వమస్సులో కూడా పోరుబాట వీడని ఆమె జాతీయోద్యమ చరిత్రలో ప్రత్యేక స్థానం సంపాదించుకుని కన్నుమూశారు.

ఆబాది బానో బేగం బాటలో నడిచిన మరొక చిచ్చర పిడుగు **నిషాతున్నీసా బేగం**. ఆమె జాతీయోద్యమంలో "ఫైర్ బ్రాండ్"గా పిలువబడిన **మౌలానా హస్రత్ మొహాని** భార్య. భర్త పలుమార్లు జైలుకు వెళ్ళినా అధైర్యపడకుండా ఉద్యమబాటన చివరికంటా నడిచిన మహనీయురాలు. జాతీయోద్యమ ప్రధాన ఘట్టాలన్నిటిలో ఆమె ప్రముఖ పాత్ర వహించి సాహస మహిళగా ఖ్యాతిగాంచిన నిర్మొహమాటి బ్రిటిష్ ప్రభుత్వ దాస్టీకాలను ఎదుర్కొంటూ కూడా పోరుబాట వీడని ఆమె జీవితాన్ని రుచిచూశారు. భర్త మౌలానా హస్రత్ మొహాని సంపూర్ణ స్వరాజ్యం తీర్మానాన్ని ప్రతిపాదించగా దానిని గాంధీజీ తిరస్కరించి నందుకు ఆగ్రహించిన ఆమె గాంధీజీ వైఖరిని నిశితంగా విమర్శించి, చివరకు గాంధీజీచే శభాష్ అన్పించుకున్న ప్రతిభాశీలి. మంచి రచయిత్రి.

ఈ వరుసలో అలీ సోదరులలోని షౌకత్ అలీ భార్య **అంజాటీ బేగం**, మౌలానా అబుల్ కలాం ఆజాద్‌కు స్ఫూర్తిగా నిల్చిన **జులేఖా బేగం**, స్వాతంత్రేచ్ఛను రగిల్చే సాహిత్యాన్ని సృష్టించిన కవయిత్రి **జాహిదా ఖాతూన్**, ఆలోచనాత్మక ప్రసంగాలకు పెట్టింది పేరైన **అక్బరీ బేగంలను** పేర్కొనవచ్చును. బ్రిటీష్ పోలీసులు గుర్రాలచేత తొక్కించినా, లాఠీలతో రక్తసిక్తం చేసినా పోరుబాట వీడని **హమీదా తయ్యాబ్జీ**, గాంధీజీచే మద్యపాన నిషేధ ఉద్యమనేతగా నియుక్తురాలైన **అమీనా తయ్యాబ్జీ**, బ్రిటీష్ పోలీసు మూకల దాష్టీకాన్ని ఎదుర్కొన్న **షఫాతున్నిసా బేగం**, ఆదర్శ జాతీయవాదిగా ఖ్యాతిగాంచిన **ముజీదా బాను**, జలియన్‌వాలా బాగ్‌లో జనరల్ డయ్యర్ ఘాతుకానికి బలైన 55 సంవత్సరాల **ఉమర్ బీబి గౌరవప్రదమైన మరణం బానిస బతుకుకంటే మేల్నెనదని** చాటిన **బేగం మహమ్మద్ ఆలంలు** జాతీయోద్యమంలో ప్రముఖపాత్ర వహించారు.

ఈ క్రమంలో జాతీయ కాంగ్రెస్ జనచైతన్య కార్యక్రమాలలో ప్రముఖపాత్ర నిర్వహించారు **ఫాతిమా బేగం. "జాతి ప్రయోజనాలకు తమ సంపద ఉపయోగపడకపోతే అది ఎంత ఉన్నా వ్యర్థమంటూ" షంషున్నీసా అన్సారీ** తమ యావదాస్తిని జాతీయోద్యమానికి ధారపోశారు. భర్త పాలకుల కిరాతకానికి గురైనప్పటికీ ఆయన బాధ్యతలను స్వీకరించి ఉత్తేజపర్చే ఉత్తరాలతో స్వాతంత్ర్య

ఎంతగానో ప్రేమించిన మాతృభూమిలో నీ సమాధి కోసం రెండు గజాల చోటు కూడా నీవు నోచుకోలేదు అని వాపోతూ రంగూన్ జైలులో కన్ను మూసిన ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామ నాయకుడు చివరి మొగల్ పాలకుడు **"బహదుర్ షాహ్ జఫర్"**కు మా సలామ్. (1775-1862)

సమరయోధులలో ఉత్సాహాన్ని నింపారు **బేగం జాఫర్ అలీఖాన్**. గాంధీజీ కోరిక మేరకు క్రమం తప్పక ఆయనకు లేఖలు రాస్తూ, ఆయన ఉర్దూ భాషను **బేగం జోహరా అన్సారి** తీర్చిదిద్దారు. ఈ మహిళలంతా తాము కలలుగన్న 'స్వతంత్ర భారతాన్ని' కళ్ళారా చూడకుండానే పరలోక గతులయ్యారు.

సాయుధ పోరాటమార్గంలో

అహింసా మార్గాన్నే కాకుండా ప్రమాద భరితమైన సాయుధపోరాట మార్గాన కూడా పలువురు ముస్లిం మహిళలు ఉద్యమించారు. ఖుదీరాం కి దీదిగా ఖ్యాతిగాంచిన విప్లవకారుడు మౌల్వీ అబ్దుల్ హదీమ్ సోదరి వీరిలో ఒకరు. ఆమె అసలు పేరు తెలియదు. విప్లవకారుల మీద, వారి సన్నిహితుల మీద, సానుభూతిపరుల మీద బ్రిటీష్ ప్రభుత్వం విరుచుకుపడుతున్న భయానక వాతావరణంలో విప్లవ వీరుడు ఖుదీరాంను రక్షించుకునేందుకు విఫల ప్రయత్నం చేశారామె. బ్రిటీష్ గూఢచారి వర్గాల కళ్ళుగప్పి జాతీయ ఉద్యమకారులకు సమాచారాన్ని చేరవేసే కొరియర్‌గా సఫియా వాజిద్ చురుకైన పాత్ర నిర్వహించారు. ఈ వరుసలో కంటక ప్రాయమైన విప్లవబాటను ఎంచుకుని ఆత్మార్పణకు సిద్ధపడిన రజియా ఖాతూన్ లాంటి మహిళలు ఎందరో ఉన్నారు.

జాతీయోద్యమంలో పాల్గొనటమేకాక, జమీందార్ల జులుంను సాయుధంగా ఎదుర్కొన్న వారిలో కూడా ముస్లిం మహిళలున్నారు. సింధ్ ప్రాంతానికి చెందిన **మాయి భక్తావర్** ఆ కోవకు చెందినవారు. తన గ్రామానికి చెందిన రైతుల కష్టార్జితాన్ని దోచుకో చూసిన జమీందారు గూండాలను, జమీందారుకు వత్తాసుగా వచ్చిన పోలీసులను సాయుధంగా ఎదుర్కొని ఆ పోరులో వీరమరణం పొందిందామె. ఈ విధంగా పోరాడిన వీరవనితలు ఎందరో ఉన్నా ప్రచారం లభించినవారు చాలా తక్కువ.

స్వతంత్ర భారతంలో ఆలనాటి త్యాగమయి స్థితి

స్వాతంత్ర్యోద్యమం వేగం అందుకుని లక్ష్యసాధన దిశగా పరుగులిడుతున్న దశలో ఉద్యమంలో భాగస్వాములైన ఆనాటి మహిళలంతా అదృష్ట వంతులు. ఆ తల్లులంతా తాము కలలుగన్న స్వతంత్ర భారతావనిని కళ్ళారాగాంచడమేగాక, కొందరు నవభారత నిర్మాణంలో బృహత్తరమైన బాధ్యతలు నిర్వహించారు.

ఈ తరంలోని ముఖ్యులలో ఒకరు **జుబేదా బేగం**. చిన్ననాటనే స్వాతంత్ర్యోద్యమ బాటన నడక ప్రారంభించిన ఆమె అద్భుత వక్త. సుసంపన్న కుటుంబంలో జన్మించిన ఆమె తమ సర్వస్వం జాతీయోద్యమానికి సమర్పించారు. చివరి దశలో కటిక పేదరికం అనుభవిస్తూ కూడా స్వతంత్ర భారత ప్రభుత్వం ప్రకటించిన పెన్షన్‌ను స్వీకరించ నిరాకరించారు. పెన్షన్ స్వీకరించటమంటే తన మాతృదేశ సేవకు ఖరీదు కట్టడమేనంటూ, ఎటువంటి ఆర్థిక సహాయం స్వీకరించకుండా పేదరికంలో గడిపారు. ఈవిధంగా భారత ప్రభుత్వం ఇవ్వజూపిన పలు రకాల ఆర్థిక సహాయాన్ని మర్యాదపూర్వకంగా తిరస్కరించిన వారెందరో ఉన్నారు.

ఈ మేరకు ఉద్యమంలో భాగంగా గాంధీజీ అడుగుజాడల్లో నడిచిన ప్రముఖుల్లో **అమతుస్సలాం**

ఆంగ్లేయులకు వ్యతిరేకంగా ప్రజలను తిరుగుబాటుకు ప్రత్యక్షంగా ప్రోత్సహించడమే కాకుండా
స్వయంగా ప్రత్యక్ష పోరాటంలో అగ్రభాగాన నిలచి పోరాటాలు సాగిస్తూ పట్టుబడి 25 సంవత్సరాలు
అండమాన్ జైలులో కఠిన కారాగార శిక్షను అనుభవించి అక్కడే కన్నుమూసిన
మౌల్వీ సయ్యద్ అలావుద్దీన్ (హైదరాబాద్)కు మా సలామ్. (..-1884)

ఒకరు. చిన్నతనంలోనే గాంధీ బాటను ఎన్నుకుని గాంధీజీ ప్రియపుత్రికగా జాతీయోద్యమంలో ఆమె పాల్గొన్నారు. నౌఖాళి మతకలహాల నివారణకు గాంధీజీ ఆమెను పంపారు. కలహాల నివారణకు గ్రామీణులు సహకరించకుండా మంకుపట్టు పట్టడంతో 22 రోజులపాటు నిరాహారదీక్ష పూని ఆ ప్రాంతంలో శాంతి సామరస్యాన్ని నెలకొల్పి గాంధీజీ ప్రశంసలందుకున్న ఆమె చివరి వరకు మాతృభూమి సేవలో గడిపారు. **బేగం రెహనా తయ్యబ్జీ** గాంధీజీకి ఉర్దూ భాషను నేర్పిన గురువయ్యారు. పండు వయస్సులో కూడా **బేగం లుక్మాని** పోరాట పటిమ చూపారు. స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించే కార్యక్రమంలో **బేగం ఫాతిమా ఇస్మాయిల్** చురుగ్గా వ్యవహరించారు. బొంబాయి నగరంలో 30 సంవత్సరాలపాటు అవిశ్రాంతంగా శ్రమించి ఐదు లక్షల మందిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దటంలో అనితర సాధ్యమైన విజయాన్ని బేగం **కుల్సుం సయానీ** సొంతం చేసుకున్నారు. ఆమె వయోజన విద్యావ్యాప్తి కోసం ప్రత్యేకంగా పలు భాషలలో "రహబర్" అను పత్రికను కూడా నడిపారు.

స్వాతంత్ర్య ఉద్యమకారులచే **హాజరా ఆపాగా** (హాజరా అక్కయ్య) హాజరా అహమ్మద్ పిలిపించుకున్నారు. రష్యాను సందర్శించిన తొలి భారతీయ మహిళగా ఆమె ఖ్యాతిగాంచారు. ఆంధ్ర రాష్ట్రంలోని మంతెనవారి పాలెంలో జరిగిన రాజకీయ శిక్షణా తరగతులలో ఆమె భర్త జడ్.ఎ. అహ్మద్‌తో కలసి పాల్గొన్నారు. ఈ విధంగా అంకిత భావంతో మాతృభూమి విముక్తి పోరాటంలో పాల్గొన్న వారిలో ఆదర్శవంతమైన సేవలకు అంకితమైన **బేగం సుఫియా సోం**, ఆత్మరక్షణకు ఆయుధం ధరించిన **బేగం సుల్తానా హయాత్**, గాంధీజీ నేతృత్వంలో ఆదర్శ వివాహం చేసుకున్న **బేగం అమినా ఖురేషి**, పోరుబాటలో నడిచినందుకు అరెస్టయిన ఢిల్లీలోని తొలి మహిళా కార్యకర్తగా ఖ్యాతి గడించిన **బేగం మహబూబ్ ఫాతిమా** లాంటి మహిళామణులు ఎందరో ఉన్నారు.

తెలుగింటి ఆడపడుచులు

ఈ కోవకు చెందిన వారిలో తెలుగింటి ఆడపడుచులూ ఉన్నారు. అటువంటివారిలో **మహమ్మద్ గౌస్ ఖాతూన్, హాజరా బీబీ ఇస్మాయిల్, నఫీస్ ఆయేషా బేగం, రాబియాబీ, ఫక్రుల్ హాజియా** తదితరులను పేర్కొనవచ్చు. చీరాల–పేరాల ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు గౌస్ మెహిద్దీన్ భార్య **ఖాతూన్**, భర్తతోపాటుగా జైలుకు వెళ్ళకపోయినా, ఉద్యమకారులకు ఆశ్రయం కల్పిస్తూ, ఆతిథ్యమిస్తూ, తన కుటుంబానికి చెందిన సర్వం ఉద్యమం కోసం వ్యయం చేసిన త్యాగశీలి. గాంధీజీ అనుచరుడుగా రాష్ట్రంలో ప్రఖ్యాతి గాంచిన ఖద్దర్ ఇస్మాయిల్ భార్య **హాజరా బీబి** గాంధీజీ బాటన నడిచినందుకు ఆమె కుటుంబాన్ని వెలివేసినా వెరవని ధీమంతురాలు. భారత జాతీయ సైన్యంలో చేరి నేతాజి వెంట నడిచిన అబిద్ హసన్ సఫ్రాని, నిజాం సంస్థానంలో తొలుతగా ఖద్దరు ప్రచారం ఆరంభించిన బద్రుల్ హసన్ లాంటి బిడ్డలను కన్న **ఫక్రుల్ హాజియా** విదేశీ వస్త్రాలను నిజాం గడ్డ మీద తగులబెట్టి అందరికి ఆదర్శమయ్యారు. పలు భాషలను నేర్చుకుని ప్రజల పక్షంగా జాతీయోద్యమంలో ఆమె బహుముఖ పాత్ర

అలహాబాద్ నుండి బ్రిటీషర్లను తరిమికొట్టిన ఈ యోధుడ్ని పట్టిస్తే 5000రూ నజరానా అని ప్రకటించిన 14 సంవత్సరాలకు ఆంగ్లేయులకు దొరికి, "మాతృభూమి కోసమే ఆయుధం చేతపట్టానని" కోర్టులో నిర్భయంగా చాటి ఆజన్మాంత ద్వీపాంతరవాస శిక్షకు గురై అండమాన్ జైలులో కన్నుమూసిన **"మౌల్వీ లియాకత్ అలీ ఖాన్"**కు మా సలామ్. (1817-1892)

నిర్వహించారు.

అనంతపురం జిల్లా చియ్యేడు గ్రామానికి చెందిన **రబియాబీ** భర్త మొహిద్దీన్ సాహెబ్‌తో కలసి సత్యాగ్రహంలో పాల్గొని చరిత్ర సృష్టించారు. ఆంధ్రావనిలో ఒక ముస్లిం మహిళ వ్యక్తిగత సత్యాగ్రహ ఉద్యమంలో బహిరంగంగా పాల్గొనటం ఇదే ప్రథమమని ఆనాడు పలువురు శ్లాఘించారు. ఆనాడు సాగిన యుద్ధ వ్యతిరేక ప్రదర్శనలో ఆమె స్వయంగా పాల్గొనటమేకాక యుద్ధ వ్యతిరేక నినాదాలిచ్చి పలువుర్ని ఆశ్చర్యచకితులను చేశారు. ఆనాడు మహిళలకు జైళ్ళల్లో ప్రత్యేక ఏర్పాట్లు లేనందున అరెస్టులు కాకుండా తప్పించుకున్నారు. సాహసోపేత చర్యల వలన స్వజనుల చేత పలు విమర్శలకు గురైనప్పటికీ ఖాతరు చేయకుండా, చివరి శ్వాస వరకు జాతీయోద్యమ కార్యక్రమాలలో పాల్గొనటం ఆమె మానలేదు.

జాతీయోద్యమంలో ప్రేరణపొంది విముక్తి పోరాటంలో తమదైన భాగస్వామ్యం అందించటమే కాకుండా, స్వాతంత్ర్యం సిద్ధించాక కూడా అదే స్ఫూర్తితో సాగిన పలు పోరాటాలలో తమదైన పాత్ర వహించిన వారిలో **బేగం రజియా, జమాలున్నీసా బాజి** అను సోదరీమణుల పాత్ర ఎంతో త్యాగపూరితమైంది. చిన్ననాటనే భారత స్వాతంత్రోద్యమంలో పాల్గొనటం మాత్రమే కాకుండా ఆ తరువాత సాగిన కమ్యూనిస్టు ఉద్యమంలో, తెలంగాణా రైతాంగ పోరాటంలో ఈ ఇరువురు పాల్గొన్నారు.

నైజాం విలీనోద్యమంలో

స్వాతంత్ర్యం సాధించాక, ఇండియన్ యూనియన్‌లో నైజాం విలీనమవ్వాలన్న డిమాండ్‌తో సాగిన పోరులో కూడా రాష్ట్రానికి చెందిన పలువురు ముస్లిం మహిళలు పాల్గొన్న దాఖలాలున్నాయి. ముస్లిం మహిళలకు ఉన్న మత, సామాజిక బంధనాల మూలంగా పెద్ద సంఖ్యలో ఉద్యమ బాటన నడవలేకపోయినప్పటికీ,ఉద్యమకారులైన తమ బిడ్డలను, భర్తలను ఎంతగానో ప్రోత్సహించారు. పరోక్షంగా సహకరించారు. ఈ విధంగా పరోక్ష సహాయం అందచేసిన వారెందరో ఉన్నప్పిటికీ అందరి వివరాలు తెలియరాలేదు.

రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన స్వాతంత్ర్య సమరయోధుల గ్రంథంలో ఒకే ఒక ముస్లిం మహిళ పేరుంది. ఆ అదృష్టవంతురాలు **నఫీసి ఆయేషా బేగం**. ఆమె హైదరాబాద్ నివాసి. ఆమె తండ్రి పేరు హామీద్ ఆలీఖాన్. ఆమె 16-9-1948 నుండి 17-9-1948 వరకు రెండురోజుల పాటు నిర్బంధంలో ఉన్నారు. నైజాం విలీనం కోరుతూ ఉద్యమించినందున ఆమె నిర్బంధానికి గురయ్యారు. ఆమె పేరు తప్ప మరే ముస్లిం మహిళ పేరు రాష్ట్ర ప్రభుత్వం ప్రచురించిన గ్రంథాలలో కన్పించపోవటం ఆశ్చర్యం కల్గించే అంశం.

తెలంగాణ పోరాటంలో

ఆనాడు జరిగిన తెలంగాణ సాయుధ పోరాటంలో కూడా ముస్లింలు తమ భాగస్వామ్యాన్ని అందించారు. స్త్రీ, పురుష భేదం లేకుండా ఆ పోరులో పాల్గొన్నారు. అటువంటి వారిలో రాజారాం గ్రామానికి చెందిన **జైనాబి** ఒకరు. పేద రైతు కుటుంబానికి చెందిన ఆమె పోరాట నాయకులకు తన ఇంట రక్షణ కల్పించారు. పోలీసుల నుండి కాపాడారు. చివరివరకు ఆమె

మాతృభూమి విముక్తి కోసం ప్రాణాలను లెక్కచేయకుండా వలస పాలకులపై విప్లవ శంఖారావం పూరించి చివరకు "మేరా వతన్ రహే సదా కాయమ్ వ ఆబాద్... మేరా క్యా మై రహూ యా నా రహూ" అంటూ 27 ఏళ్ళ వయస్సులో ఉరికంబం ఎక్కిన "**అష్ఫాఖుల్లా ఖాన్**"కు మా సలాం.
(1900-1927)

ఉద్యమకారులకు చేయూత నిచ్చారు. వయస్సుతో నిమిత్తం లేకుండా, శరీరం సహకరించని వృద్ధాప్యంలో కూడా పోరాటయోధులను అటు రజాకార్ల నుండి, భూస్వాముల స్వంత సాయుధ బలగాల నుండి, ఇటు మిలటరీ దాడులు, సోదాల నుండి రక్షించుకునేందుకు ప్రాణాంతక సాహసాన్ని ప్రదర్శించిన మహిళలు మనకు తారసపడతారు. ఇండియన్ యూనియన్‌లో నైజాం సంస్థానం విలీనం కోసం సాగిన పోరు, ఆ తరువాత అటు తెలంగాణా రైతాంగ పోరాటంలో కూడా తమ త్యాగపూరిత భాగస్వామ్యాన్ని అందించిన మహిళలలో **బేగం రజియా, జమాలున్నీసా బాజీ** లాంటి వారున్నారు.

నైజాం వ్యతిరేకపోరాటం నుండి తెలంగాణా రైతాంగ పోరాటం వరకు ముస్లిం కుటుంబాలు ఉద్యమకారులను తమ కడుపులో పెట్టుకుని కాపాడిన సంఘటనలు అనేకం ఉన్నాయి. ఆయుధాలు చేతపూని రణం చేసిన సాహసులైన వీరవనితలూ ఉన్నారు. వడిసెల గిరగిరా తిప్పుతూ శత్రువు విరీద దాడి జరిపిన సమశీల మహిళలు ఉన్నారు. ఆనాడు సామాజిక జీవన బంధనాలలో ఉంటూ కూడా బ్రిటీష్ వ్యతిరేక పోరాటంలో పాల్గొన్న మహిళలు చరిత్ర గ్రంథాలలో తమదైన స్థానాన్ని సంపాదించుకోలేక పోయారు. అందువలన ఆ తల్లుల గురించి ప్రజలకు అతి తక్కువ మాత్రమే తెలిసింది. ప్రభుత్వం ప్రచురించిన గ్రంథాలలో కూడా ఆ మహిళామణులకు స్థానం లభించకపోవడం విచారకరం.

ఈ విధంగా పేర్కొంటూ పోతే మణిపూసల్లాంటి మహిళలు పలువుర్ని ప్రస్తావించవచ్చు. ఈ మహిళల చరిత్రలు అక్కడక్కడా ఆయా ప్రాంతాలలో స్థానిక భాషలలో, స్థానిక చరిత్ర గ్రంథాలలో మాత్రమే ఉన్నాయి. ఆనాటి వారి త్యాగాల గురించి అందరికి తెలియాలంటే జాతీయ స్థాయి ప్రామాణిక చరిత్ర గ్రంథాలలో అన్ని సాంఘిక జనసముదాయాలకు చెందిన స్వాతంత్ర్యసమరయోధులందరికి తగిన స్థానం కల్పించాలి. ఆ లక్ష్యంగా చరిత్ర గర్భంలో దాగిన మరెందరి చరిత్రలనో పరిశోధకులు వెలికి తీయాలి. ఆ చరిత్రలను ఆయా ప్రాంతీయ భాషల్లో ప్రచురించాలి. ఆ చరిత్రలను విద్యార్థులకు పాఠ్యగ్రంథాలలో పొందుపర్చాలి. ఆచరిత్రలకు కళారూపాల సుగంధాన్ని అద్దాలి. ఈ మేరకు అన్ని సాహిత్య ప్రక్రియల ద్వారా ఆ చరితలు ప్రజలకు అందుబాటులోరావాలి. ఆనాటి మన పూర్వీకుల త్యాగాల పరంపరకు భవిష్యత్తరాలను వారసులను చేయాలి.

ప్రస్తుతం భారతీయ ప్రధాన జన సముదాయాల మధ్య మానసిక అంతరాలు, అపోహలు, అనుమానాలకు ప్రధాన కారణం ఆయా సాంఘిక జన సముదాయాల త్యాగమయ చరిత్రలను విస్మరించటమే. ఈ అవకాశాన్ని మతోన్మాద స్వార్థపర రాజకీయ శక్తులు, వ్యక్తులు ఉపయోగించుకుంటున్నారు. ఈ ప్రమాదకర పరిస్థితికి ప్రతిగా, ఆ త్యాగాల స్ఫూర్తిగా ప్రతి ఒక్కరూ భారతదేశ బంగారు భవితకై నడుం కట్టేలా ప్రోత్సహించాలి. అందుకు ప్రజలు, ప్రభుత్వాలు సహకరించాలి. అప్పుడు మాత్రమే త్యాగసంపన్నులైన మన పూర్వీకులకు మనం ఘనమైన నివాళి అర్పించినవారం కాగలుగుతాం.

భారత జాతీయ కాంగ్రెస్, అలీ సోదరులు, గాంధీజీ, జవహర్‌లాల్ నెహ్రూ ఎప్పుడు ఆర్థిక సహాయము కోరినా బ్లాంక్ చెక్ ఇస్తూ వచ్చిన, ప్రభుత్వ పాఠశాలలను బహిష్కరించిన విద్యార్థుల కోసం తొలి స్వదేశీ పాఠశాలను స్థాపించిన, ఉద్యమ అవసరాల కోసం తమ బంగ్లాలను ఒక్కొక్కటిగా విక్రయించి చివరకు తన కొడుకుని వేలంపాటకు పెట్టిన **"హాజీ ఉస్మాన్ సేఠ్"**కు మా సలామ్. (1887-1932)

త్యాగాల చరిత్ర అందరికీ తెలియాలి

ప్రజలకు అన్ని సాంఘిక జనసముదాయాల త్యాగాలు తెలియాల్సి ఉంది. విభిన్న సాంఘిక జనసముదాయాలు కలసిమెలసి సహజీవం సాగిస్తున్న గడ్డ అయినటువంటి భరతభూమిలో ఆయా జనసముదాయాల మధ్యన సుహృద్భావ వాతావరణం ఏర్పడడానికి ఒకరి త్యాగపూరిత చరిత్రలు మరొకరికి తెలియాల్సిన అవసరం ఎంతైనా ఉంది. మాతృభూమి సేవలో పునీతమైన ప్రజలందరి చరిత్ర అన్ని సాంఘిక జనసముదాయాలకు తెలిసినప్పుడు మాత్రమే ఆయా జనసముదాయాల మధ్యన పరస్పర గౌరవం ఏర్పడుతుంది. ఆ గౌరవం సదవగాహనకు కారణమౌతుంది. ఆ సదవగాహన నుండి సద్భావన, సహిష్ణుత ఉత్పన్నమౌతాయి. ఆ సహిష్ణుత, సామరస్యం, శాంతి-స్నేహాలకు బలమైన పునాది అవుతాయి.

చరిత్ర మంచి చెడుల సమాహారం. చెడు సంఘటనలను గుర్తుచేస్తూ జనసముహాల మధ్య వైషమ్యాలకు కారణమయ్యేకంటే, మంచి సంఘటనలను మళ్ళీ మళ్ళీ స్మరించుకుంటూ భిన్నత్వంలో ఏకత్వం ఎకత్వంలో భిన్నత్వం సంఘ జీవనానికి భూమికగా బహుళ సంస్కృతి-సభ్యతలతో సహజీవనం సాగిస్తున్న ప్రజల మధ్య స్నేహాన్ని, సోదరభావాన్ని, సామరస్యవాతావరణాన్ని మరింతగా పటిష్టం చేయటం మంచిది.

ఈ వాతావరణంలో భారతీయ లౌకిక వ్యవస్థ పరిఢవిల్లుతుంది. సృష్టించడుతున్న, రగిలించ బడుతున్న, పెంచి పోషించబడుతున్న మత విద్వేషాలు మట్టిలో కలసిపోయి మతసామరస్యం మరింతగా సుధృఢమౌవుతుంది. మతోన్మాద రాజకీయ శక్తుల కుట్రలు, కుయుక్తులకు అడ్డుకట్ట పడుతుంది. ఆ ప్రయత్నంలో భాగంగా సామాన్య ప్రజలకు చేరువకాని ముస్లింల, ప్రధానంగా ముస్లిం మహిళల త్యాగమయ చరిత్రను ప్రజల చెంతకు చేర్చేందుకు సాగుతున్న కృషిలో అతి చిన్న ప్రయత్నమిది.

✍ సయ్యద్ నశీర్ అహమ్మద్
ఫోన్: 9440241727

మా దరఖాస్తును పెద్ద మనసుతో అంగీకరించి ఈ అమూల్యమైన వ్యాసాన్ని మాకు పంపి, దీన్ని మా పత్రికలో ప్రచురించి మా పాఠకులకు అందించేందుకు అనుమతించిన గౌరవనీయులైన సయ్యద్ నశీర్ అహమ్మద్ గారికి పైగామ్ ఎ హిదాయత్ టీమ్ తరుపునుండి ధన్యవాదములు తెలుపుకుంటున్నాము. అలాగే సామాన్య ప్రజలకు చేరువకాని ముస్లింల త్యాగమయ చరిత్రను ప్రజల చెంతకు చేర్చడమే జీవిత లక్ష్యంగా చేసుకుని రేయింబవళ్ళు కృషి చేస్తున్న సయ్యద్ నశీర్ అహమ్మద్ గారికి, వారిని ప్రోత్సహించి వారికి అన్ని విధాలా సహకరిస్తూ వస్తున్న వారి సతీమణి షేఖ్ రమీజా భాను గారికి ముస్లిం సముదాయము తరుపు నుండి కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాము. వారి ఈ కృషికి ఇరులోకాలలో తగిన ప్రతిఫలాన్ని అల్లాహ్ వారికి ప్రసాదించాలని ప్రార్థిస్తున్నాము...

భర్తతో కలిసి జాతియ్యోద్యమంలో పాల్గొంటూ "నాగురించి ఆలోచించవద్దు, మీ నుండి ఎటువంటి బలహీనత ప్రదర్శితం కాకూడదు" అంటూ నిర్బంధించబడిన భర్తకు ధైర్యం చెప్పిన, మహాత్ముడే స్వయంగా జాతియ్యోద్యమంలో ఆవిడ పాత్రను గురించి యంగ్ ఇండియా లో ఓ వ్యాసము వ్రాసేటంతగా ప్రభావితము చేసిన "**బేగం నిషాతున్నిసా మొహానీ**"కు మా సలాం. (1884-1937)

రచయిత గురించి:

సయ్యద్ నశీర్ అహమ్మద్ నెల్లూరు జిల్లా పురిణి గ్రామంలో 1955 డిసెంబరు 22న జన్మించారు. కావలిలో విశ్వోదయా ఉన్నత పాఠశాలలో పదవతరగతి వరకు చదువుకున్న ఆయన కుటుంబం గుంటూరు జిల్లా నరసరావుపేటకు వెళ్ళారు. నరసరావుపేటలో స్థిరపడిన ఆయన భోపాల్, చిత్రదుర్గ, గుంటూరులో ఉన్నత విద్యాభ్యాసం చేశారు. ప్రభుత్వ ఉద్యోగిగా కొంత కాలం పనిచేసిన నశీర్ వృత్తి రీత్యా న్యాయవాది. ప్రవృత్తిరీత్యా పాత్రికేయుడు.పరిశోధకుడు. రచయిత. చరిత్రకారుడు. భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లింల పాత్రను వివరిస్తూ ఇప్పటి వరకు 11 గ్రంథాలను వెలువరించిన ఆయన ముస్లిం స్వాతంత్ర్యసమరయోధుల చరిత్రలను వెలికితీసి తెలుగు పాఠకులకు అందిస్తున్న తొలి తెలుగుచరిత్రకారుడిగా ఖ్యాతి గడించారు. 1999 నుండి చరిత్ర గ్రంథాలను వెలువరించడం ఆరంభించిన సయ్యద్ నశీర్ అహమ్మద్ ఇప్పటి వరకు 1. భారత స్వాతంత్ర్యోద్యమం : ముస్లింలు 2 భారత స్వాతంత్ర్యోద్యమం : ముస్లిం మహిళలు, 3. భారత స్వాతంత్ర్యోద్యమం : ముస్లిం ప్రజాపోరాటాలు, 4. భారత స్వాతంత్ర్యోద్యమం : ఆంధ్ర ప్రదేశ్ ముస్లింలు, 5. భారత స్వాతంత్ర్యసంగ్రామం : ముస్లిం యోధులు (ప్రథమభాగం), 6.షహీద్-యే-ఆజం అష్ఫాఖుల్లా ఖాన్, 7. మైసూరు పులి టీపూ సుల్తాన్, 8. చిరస్మరణీయులు, 9. 1857: ముస్లింలు, 10.అక్షరశిల్పులు, 11. బిస్మిల్-అష్ఫాఖ్, అను గ్రంథాలు వెలువరించారు. తాజాగా 1757 నుండి 1947 వరకు బ్రిటీష్ వలస పాలకులకు వ్యతిరేకంగా సాగిన పోరాటాలలో పాల్గొన్న భారత ఉపఖండంలోని 155 మంది ముస్లిం యోధుల చిత్రపటాలతో కూడిన తన పదకొండవ గ్రంథం 'చరితార్థులు' ఆల్బమ్ తెచ్చారు. ఈ గ్రంథాలన్నీ పలుమార్లు వివిధ ప్రచురణ సంస్థల ద్వారా పునర్ముద్రితం అయ్యాయి... అవుతున్నాయి. భారత స్వాతంత్ర్యోద్యమంలో ముస్లింల పాత్రను, భారతీయ ముస్లింల స్థితిగతులను వివరిస్తూ తెలుగు, ఆంగ్ల భాషలలో పలు వ్యాసాలను రాసి ప్రచురించిన ఆయన ఈ అంశం విరీద పలు ప్రాంతీయ, జాతీయ, అంతర్జాతీయ స్థాయి వేదికల నుండి, సభలు, సదస్సులలో ప్రసంగాలు చేస్తున్నారు. నిత్య అధ్యయనశీలి అయినటువంటి సయ్యద్ నశీర్ అహమ్మద్ పలు గ్రంథాల ప్రచురణకు ప్రణాళికలు సిద్ధం చేస్తూ ఆ కృషిలో దేశమంతా పర్యటిస్తూ, విషయ సేకరణగావిస్తూ, విశ్లేషిస్తూ వలు గ్రంథాల ప్రచురణకు కృషిచేస్తున్నారు.

– సంపాదకుడు.

ఖుర్‌ఆన్ సందేశం

సూరే హుజ్‌రాత్

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

అనంత కరుణామయుడు అపార కృపాశీలుడైన అల్లాహ్ పేరుతో

ఇస్లాం స్వీకరించడానికి, ధర్మిక జ్ఞానాన్ని పొందడానికి ఎంతో మంది దూర దూర ప్రాంతాల నుండి అంతిమ దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) వారి వద్దకు వస్తుండేవారు. వారిలో కొంత మంది జ్ఞానులు, పండితులు, సద్బుద్ధి సంపన్నులు ఉండగా ఎక్కువ శాతం చదువు సంధ్యలు లేని అజ్ఞానులు, నాగరికతకు దూరంగా కొండల్లో, మారుమూల ప్రాంతాలలో నివసించేవారు ఉండేవారు. వారు ప్రవక్త వారి వద్దకు వచ్చి ఇస్లామీయ ధార్మిక పరిజ్ఞానము నేర్చుకునే క్రమంలో వారితో కొన్ని పొరపాట్లు సంభవించేవి. వాటిని సంస్కరించేందుకు అల్లాహ్ తఆలా పలుసార్లు దివ్య ఖుర్‌ఆన్‌లో ఆదేశాలు అవతరింపజేశారు. 'బనూ తమీమ్' అనే తెగవారు కూడా ఓ సారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి వద్దకు వచ్చినప్పుడు పెద్దలతో వ్యవహరించే విధనము తెలియక వారి నుండి కూడా కొన్ని పొరపాట్లు సంభవించాయి. వాటి ప్రస్తావనను మనం సూరే హుజ్‌రాత్ ఆరంభములో చూడవచ్చు. క్రిందటి సంచికలో వాటిలో రెండు వచనాల వివరణను మనం చూశాము. పెద్దల సమక్షంలో ఉన్నప్పుడు మనం ఎలా ఉండాలి, వారి ముందు ఎలా మాట్లాడాలి, వారి ముందు ఎలా నడవాలి అనే విషయాలు వాటిలో ప్రస్తావించబడ్డాయి. నేటి సంచికలో మరో రెండు వచనములు చూద్దాం. అందులో వారు చేసిన మరో పొరపాటును సరిదిద్దుతూ అల్లాహ్ తఆలా ఇలా ఉపదేశించారు:

إِنَّ الَّذِينَ يُنَادُونَكَ مِن وَرَاءِ الْحُجُرَاتِ أَكْثَرُهُمْ لَا يَعْقِلُونَ

ఇన్నల్లజీన యునాదూనక మిన్ వరాయిల్ హుజురాతి అక్సరుహుమ్ లా యాకిలూన్

(ఓ ప్రవక్తా !) నిశ్చయంగా, ఎవరైతే, నిన్ను గృహాల బయటనుండి బిగ్గరగా (అరుస్తూ) పిలుస్తారో, వారిలో చాలామంది బుద్ధిహీనులే.

బనూ తమీమ్ తెగకు చెందినవారు మధ్యాహ్నవేళ మదీనా మునవ్వరా చేరుకున్నారు. ఆ సమయంలో దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇంట్లో విశ్రాంతి తీసుకుంటున్నారు.

వీరికి పద్ధతులు సరిగ్గా తెలియవు. అందుకే వచ్చీరాగానే వాళ్ళల్లో కొందరు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఇంటి బయట నిలబడి వారిని కేకలు పెడుతూ పిలవడం మొదలెట్టారు. పెద్దలను పేరుబెట్టి పిలవడం, వారి ఇంటి బయట నిలబడి అరవడం, కేకలు వేయడం ఇది పెద్దలకు మనం ఇవ్వాల్సిన గౌరవమర్యాదలకు విరుద్ధం. అందుకే వారి ఈ చర్యను సంస్కరిస్తూ వారికి (అలాగే విశ్వాసులందరికీ) పెద్దలతో వ్యవహరించే విధానము నేర్పుతూ ఈ వచనము అవతరించింది. పెద్దల పట్ల అలా వ్యవహరించరాదని, అది అజ్ఞానులు చేసే పని అని తెలుపుతూ వారికి ఈ విధంగా ఆజ్ఞాపించడం జరిగింది...

وَلَوْ أَنَّهُمْ صَبَرُوا حَتَّىٰ تَخْرُجَ إِلَيْهِمْ لَكَانَ خَيْرًا لَّهُمْ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ

వలౌ అన్నహుమ్ సబరూ హత్తా తఖ్రుజ ఇలైహిమ్ లకాన ఖైరల్లహుమ్ వల్లాహు గఫూరుర్ రహీమ్

ఒకవేళ వారు నీవు బయటకు వచ్చేవరకు ఓపిక పట్టివుంటే, అది వారికే మేలై ఉండేది. మరియు అల్లాహ్ క్షమాశీలుడు, అపార కరుణాప్రదాత.

అనగా ఏదైనా పనిబడి మనం పెద్దల వద్దకు వచ్చినప్పుడు వారు విశ్రాంతి తీసుకుంటున్నట్లయితే, లేదా ఏదైనా పనిలో, సంభాషణలో నిమగ్నమై ఉంటే వారి విశ్రాంతికి, వారి పనికి అంతరాయం కలిగించకుండా కాసేపు ఎదురు చూడడం ఇది సరైన పద్ధతి.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِن جَاءَكُمْ فَاسِقٌ بِنَبَإٍ فَتَبَيَّنُوا
أَن تُصِيبُوا قَوْمًا بِجَهَالَةٍ فَتُصْبِحُوا عَلَىٰ مَا فَعَلْتُمْ نَادِمِينَ

యా అయ్యుహల్లజీన ఆమనూ ఇన్ జాఅకుమ్ ఫాసికుమ్ బినబఇన్ ఫతబయ్యనూ అన్ తుసీబూ కౌమమ్ బిజహాలతిన్ ఫతుస్బిహూ అలా మా ఫఅల్తుమ్ నాదిమీన్

విశ్వాసులారా ! మీ దగ్గరకు ఎవరైనా దుర్జనుడు ఏదైనా సమాచారం తీసుకొస్తే దాన్ని క్షుణ్ణంగా పరిశీలించండి. అలా చేయకుంటే మీరు ఏదైనా వర్గానికి పొరపాటున నష్టం కల్గించవచ్చు. ఆతరువాత మీరు జరిగినదానికి విచారిస్తారు.

ఒకసారి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు, వలీద్ బిన్ ఉక్బా రజియల్లాహు అన్హు గారిని బనూ ముస్తలిక్ తెగవారి వద్దకు జకాత్ వసూలు చేసుకొచ్చేందుకు పంపించారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు పంపిన రాయబారిని సగౌరవంగా ఆహ్వానించేందుకు వారిని స్వీకరించేందుకు బనూ ముస్తలిఖ్ తెగవారు పెద్ద ఎత్తున వారి ఊరి బయటకు వచ్చి కతారుల్లో నిలబడ్డారు. దూరం నుండి వారిని చూసి వలీద్ బిన్ ఉక్బా రజియల్లాహు అన్హు గారు కాస్త తడబడతారు. వీరు యుద్ధానికి సన్నాహాలు చేస్తున్నారా? అని ఆలోచనలో పడిపోతారు. ఎందుకంటే ఇస్లాం స్వీకరించకముందు వారికీ, బనూ ముస్తలిఖ్ తెగవారికి మధ్య వైర్యము ఉండేది. ఒకవేళ ఆ

పాత కక్షలను దృషిలో పెట్టుకొని నన్ను చంపడానికి ఊరి బైట కాపుగాస్తున్నారా? అని వారికి సందేహము కలుగుతుంది. అదే సమయములో ఒక గుర్తు తెలియని వ్యక్తి (అతడు మనిషి రూపంలో వచ్చిన షైతాన్ అని కొన్ని ఉల్లేఖనాల్లో చెప్పబడింది. చూడండి తఫ్సీర్ ఇబ్నె జరీర్ 22: 286) వారు జకాత్ చెల్లించడానికి నిరాకరించి, యుద్ధానికి సిద్ధమయ్యారు అంటూ వారి సందేహాన్ని మరింత బలపరుస్తాడు. హజ్రత్ వలీద్ బిన్ ఉక్బా రజియల్లాహు అన్హు గారు అక్కడి నుండే తిరుగుముఖం పడతారు. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సన్నిధిలో హాజరై ఆ గుర్తుతెలియని వ్యక్తి మాటలను వారికి చెబుతారు. వెంటనే దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజియల్లాహు అన్హు గారి నేతృత్వంలో కొంత మందిని పంపించి వాస్తవాలేమిటో కనుక్కొని, నిజంగా వారు జకాత్ చెల్లించడానికి నిరాకరించి, సమర శంఖాన్ని పూరించినట్లయితే వారితో యుద్ధము చేయమని ఆదేశించారు. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజియల్లాహు అన్హు గారు తమ సైన్యంతో అక్కడికి చేరుకుని వారితో సంప్రదింపులు జరుపగా అసలు వలీద్ బిన్ ఉక్బా వచ్చినట్లే వారికి తెలియదని, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి తరపున వచ్చే వారి శిష్యులను సగౌరవంగా ఆహ్వానించాలని ఊరి బైయిటకొచ్చి నిలబడ్డారని, వారు జకాత్ చెల్లించడానికి నిరాకరించనేలేదని తెలుస్తుంది. హజ్రత్ ఖాలిద్ బిన్ వలీద్ రజియల్లాహు అన్హు గారు తమ సైన్యాన్ని తీసుకుని మదీనాకు తిరిగొచ్చి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారికి జరిగినదంతా చెబుతారు. ఆ సందర్భములో అల్లాహ్ తఆలా ఈ వచానాన్ని అవతరింపజేసి విశ్వాసులకు ఈ విధంగా ఆదేశించారు: **విశ్వాసులారా ! మీ దగ్గరకు ఎవరైనా దుర్జనుడు ఏదైనా సమాచారం తీసుకొస్తే దాన్ని క్షుణ్ణంగా పరిశీలించండి.** చాలా సార్లు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు లేదా నమ్మకస్తులు కాని వారు ఎన్నో మాటలు చెబుతుంటారు, ఇతరుల గురించి సమాచారమిస్తుంటారు. కాని ఒక విశ్వాసి అలాంటి వారి మాటలు విని వెంటనే ఏదో ఒక నిర్ణయం తీసుకోకూడదు. ముందు అది వాస్తవమా కాదా అని క్షుణ్ణంగా పరిశీలించుకోవాలి. వాస్తవఅవాస్తవాలు తెలుసుకున్నాక ఆపై ఏమిచేయాలనేది నిర్ణయించుకోవాలి. అలా చేయని పక్షంలో ఎలాంటి పరిణామాలు ఎదురవ్వచ్చో ఈ వచనములో తెలుపడం జరిగింది. "**అలా చేయకుంటే మీరు ఏదైనా వర్గానికి పొరపాటున నష్టం కల్గించవచ్చు. ఆతరువాత మీరు జరిగినదానికి విచారిస్తారు.**" అనగా అలాంటి వారి మాటల ఆధారంగా మనం తొందరపడి ఏదైనా నిర్ణయం తీసుకుంటే దాని వల్ల పరులకు మనము ఏదైనా అపకారము తలపెట్టే అవకాశము ఉంది. అలా అపకారము తలపెట్టి ఆ తరువాత వాస్తవము తెలుసుకొని విచారించడం వల్ల ఎటువంటి లాభము లేదు. పై సంఘటనలో జరిగింది కూడా ఇదే. హజ్రత్ వలీద్ బిన్ ఉక్బా రజియల్లాహు అన్హు గారు ఆ షైతాను మాటలు విని తిరిగొచ్చేశారు. అతడి నోట విన్న అవాస్తవాలే ప్రవక్త గారి ముందు పలికారు. ప్రవక్త గారు మాత్రం ఆ గుర్తు తెలియని వ్యక్తి మాటలు నమ్మకుండా అసలేమి జరిగిందో ముందు తెలుసుకొని ఆ తరువాత అడుగు వేయమని ఆదేశించడంతో పెద్ద నష్టము ఏమీ జరుగలేదు. అలా కాకుండా ఆ మాటలు విన్న వెంటనే వారిపై యుద్ధాన్ని ప్రకటించి ఉంటే అనర్థము జరిగిపోయేది. కాబట్టి ప్రతీ విషయములోనూ ఒక ముస్లిం ఇలాగే వ్యవహరించాలని, క్షుణ్ణంగా పరిశీలించుకున్న తరువాతే నిర్ణయాలు తీసుకోవాలని ఈ వచనములో ఆదేశించడం జరిగింది.

వినమ్రతతో – కాఠిన్యం

నైతికత, సద్వర్తనం విషయంలో దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లం వారు ఏ విషయాలను ప్రత్యేకంగా ప్రస్తావించేవారో, ఆయనగారి నైతిక బోధనల్లో ఏ విషయాలకు ప్రత్యేక ప్రాముఖ్యం కల్పించారో, వాటిలో "ప్రజలపట్ల వినమ్రంగా మెలగడం, కాఠిన్యం, పరుష వైఖరికి దూరంగా ఉండడం" కూడా ఒకటి. ఈ అంశానికి సంబంధించిన దైవప్రవక్త వారి ప్రవచనాలు ఇక్కడ రాస్తున్నాం.

★ హాజ్రత్ ఆయిషా సిద్దీఖా రజియల్లాహు అన్హా గారి ఉల్లేఖనం ప్రకారం, దైవప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా సెలవిచ్చారు: "అల్లాహ్ తఆలా కరుణామయుడు. మార్దవం, కారుణ్యం ఆయన స్వతఃసిద్ధగుణం) మార్దవం, కారుణ్యమంటే కూడా ఆయనకు ఎంతో ఇష్టం. (అంటే, ఆయన దాసులు కూడా పరస్పరం కారుణ్యంతో, వినమ్రతతో మసలుకోవడం అని అర్థం). వినయం, నమ్రతలకు ఆయన ఎంతగా ప్రసాదిస్తాడో, కాఠిన్యానికి, పరుషత్వానికి అంతగా ప్రసాదించడు. వినయ వినమ్రతలకు ప్రసాదించినంతగా మరి ఏ విషయానికీ ప్రసాదించడు." (ముస్లిం)

వ్యాఖ్యానం:

కొంతమంది స్వభావం రీత్యా తమ ప్రవర్తన, వ్యవహారాల్లో కఠినంగా ఉంటారు. మరి కొంతమంది వినమ్రత, కారుణ్యం అంటూ మెతక మెతకగా ఉంటే పనులు జరగవని, నమ్రతతో మెతకదనంతో జరగని పనులు కూడా కఠిన వైఖరితో, పరుష పదజాలంతో జరుగుతాయని భావిస్తారు. ఇలాంటి వారి దృష్టిలో "కాఠిన్యం" పనులు సాధించే సాధనం, లక్ష్యాన్ని ఛేదించే వజ్రాయుధం అన్నమాట. దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఈ హదీసులో ఇలాంటి తప్పుడు అభిప్రాయాలను సంస్కరించారు.

మొట్టమొదటగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు, కారుణ్యం, మార్దవాల ఔన్నత్యాన్ని, ప్రత్యేకతను వివరిస్తూ, అది అల్లాహ్ తఆలా యొక్క స్వతఃసిద్ధ గుణమని తేటతెల్లం చేశారు. తరువాత తన దాసుల పరస్పర వ్యవహార సరళి కూడా కరుణ, వాత్సల్యపూరితమై ఉండడం ఆయనకు ఎంతో ఇష్టమని తెలిపారు.

చివరిలో ఆయన (స) తెలిపిన విషయం, పనులు జరగడం, జరగకపోవడం; ఏ వస్తువైనా లభించడం, లభించకపోవడం; లక్ష్యాన్ని ఛేదించడం ఛేదించకపోవడం అల్లాహ్ ఇష్టాయిష్టాలపై ఆధారపడి ఉంది. ఏది జరిగినా ఆయన నిర్ణయం మరియు అభీష్టం, ఆయన అనుజ్ఞ మేరకే జరుగుతుంది. అంతేకాదు, ఆయన కరుణ మరియు వినమ్రతకు ఎంతగా ఒసుగుతాడో, కాఠిన్యానికి,

సుప్రసిద్ధ ఉర్దూ గీతం "సారే జహా సే అచ్ఛా ..... హిందూస్తా హమారా, హమ్ బుల్ బులే హై ఇస్కే.... యే గుల్‌సితా హమారా"ను సృజియించి ప్రజల్లో దేశభక్తి, ఉద్యమ స్ఫూర్తిని నింపిన స్వాతంత్ర్య సమర యోధుడు "అల్లామా ఇక్బాల్"కు మా సలాం. (1877-1938)

దురసు వైఖరికి ఏమాత్రం ప్రసాదించడు అన్నది ఆయన శాసనం. ఒక్క కారుణ్యానికి ఇచ్చినంతగా మరే వస్తువుకూ అంతటి విలువను, గౌరవాన్ని ఇవ్వడు.

అందుకని మన వ్యూహాలు, మన ప్రయోజనాల దృష్టితో చూస్తే, మన సంబంధాలు, వ్యవహార సరళిలో కారుణ్యం, నమ్రత, మెతక వైఖరి అవలంబించడమే అన్ని విధాలా శ్రేయస్కరం. మరోవిధంగా చెప్పాలంటే, దైవం తమను కరుణించాలని, తమ పనులు చక్కబెట్టాలని, తమను ఆదుకోవాలని భావించేవాళ్ళు, తాము కూడా ఇతరుల పట్ల కారుణ్యంతో, సానుభూతితో వ్యవహరిస్తూ, కాఠిన్యానికి స్వస్తి చెప్పాలని, వినమ్రత, మెతక వైఖరిని అలవర్చుకోవాలని అర్థం.

★ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ప్రవచనాన్ని హజ్రత్ జరీర్ రజియల్లాహు అన్‌హు గారు ఇలా ఉల్లేఖించారు: "ఎవరైతే మార్దవ గుణానికి దూరం చేయబడ్డాడో, అతను సకల శుభాలకు దూరం చేయబడినట్లే". (ముస్లిం)

సారాంశం:

అంటే, మార్దవం, సౌమ్యత అనబడే సుగుణం ఎంతో గొప్ప శుభం. దాని ఔన్నత్యం మహత్తరమైనది. దీనికి దూరమైనవారు సమస్త శుభాలూ, సత్కార్యాలకు దూరమై రిక్త హస్తులుగా మిగిలిపోయారన్నమాట.

మానవుని అత్యాధిక శుభాలు, సత్కార్యాల మూలం అతడి సౌమ్యవైఖరే. కనుక ఎవరైతే దీనికి దూరంగా ఉంటారో, వారు అన్నిరకాల శుభాలు, మేళ్ళకు దూరంగా ఉంటారనికూడా భావించవచ్చు.

★ హజ్రత్ ఆయిషా సిద్దీఖా రజియల్లాహు అన్‌హా గారి ఉల్లేఖనం ప్రకారం, దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఇలా ఉపదేశించారు:

"ఎవరికైతే అల్లాహ్ తరఫ్ నుండి సౌమ్యగుణంలో తన వాటా లభించిందో, అతనికి ఇహపరలోకాల శుభాల్లో వాటా లభించినట్లే. ఎవరికైతే సౌమ్యత ప్రాప్తం కాలేదో, అతను తన వాటాకొచ్చే ఇహపర శుభాలకు దూరమైనట్లే." (షర్హుసున్నహ్)

★ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా ప్రవచించారని హజ్రత్ ఆయిషా సిద్దీఖా రజియల్లాహు అన్‌హా గారు ఉల్లేఖించారు:

"అల్లాహ్ ఏ ఇంటివారలకైతే ప్రయోజనం చేకూర్చాలని భావిస్తాడో, వారికి వినమ్రతా గుణాన్ని ప్రసాదిస్తాడు. కాని ఏ ఇంటివారలకైతే సౌమ్యతా గుణానికి దూరం చేస్తాడో, వారికి తప్పకుండా నష్టానికి గురిచేస్తాడు. (బైహఖీ)

సారాంశం:

అంటే, అల్లాహ్ ఏ కుటుంబానికైతే మెతక వైఖరి, సౌమ్యగుణాన్ని ప్రసాదిస్తాడో, వారికి ఆ మెతక వైఖరి ఎన్నో ప్రయోజనాలను, శుభాలను ఆర్జించి పెడుతుందన్నమాట. ఇది అల్లాహ్ యొక్క సాధారణ సాంప్రదాయం, ఆయన తిరుగులేని నిర్ణయం.

ఎవరినైతే ఆయన ఈ సద్గుణానికి దూరం చేస్తాడో, వారి ఈ సద్గుణ రాహిత్యం, ఎన్నో కష్టనష్టాలకు, శ్రమకు లోనుచేస్తుంది.

మానవుడి గుణగణాల్లో సౌమ్యత, కాఠిన్యాలకు ఉన్న ప్రత్యేకత ఏమిటంటే, వీటి వినియోగ పరిధి

అక్షరాయుధంతో ఆంగ్లపాలకుల మీద విరుచుకుపడినందున అరస్టు చేయబడి, ఆస్తిపాస్తులన్నీ జప్తు చేయబడి గృహనిర్బంధానికి గురైన తరువాత కూడా మహాత్మునితో కలసి దేశ పర్యటన చేస్తూ అనర్గళ ప్రసంగాలతో, కార్యదీక్షతో ఖిలాఫత్-సహాయ నిరాకరణోద్యమానికి జవం-జీవం అయిన
"మౌలానా షౌకత్ అలీ"కు మా సలాం. (1873-1938)

చాలా విశాలమైనది. ఏ మనిషి నైజంలో, అతని వైఖరిలో కాఠిన్యం ఉంటుందో, అతడు తన కుటుంబం, భార్యాబిడ్డలు, బంధుమిత్రులు, ఇరుగుపొరుగుల విషయంలో చాలా కఠినంగా ఉంటాడు. అతను ఓ గురువైతే తన శిష్యుల పట్ల, ఓ పాలకుడైతే పాలితుల పట్ల, ఓ అధికారి అయితే తన కింది ఉద్యోగుల పట్ల కఠినవైఖరిని అవలంభిస్తాడు. నిత్య జీవితంలో తనకు తారసపడే ఎవరిపట్లనైనాసరే అతని వైఖరి కాఠిన్య వైఖరే అయి ఉంటుంది. దీని ఫలితంగా అతని నిత్య జీవితం, అతనితో సంబంధం కలిగిన వారి జీవితం అశాంతి పూరితమై, ఒక శిక్షగా పరిణమిస్తాయి.

దీనికి భిన్నంగా ఏ వ్యక్తి నైజంలోనైతే సౌమ్యత, కారుణ్యం, మెతకదనం, నమ్రతలుంటాయో, అతను తన కుటుంబీకులు, బంధుమిత్రులు, ఇరుగుపొరుగు వారు, పాలకుడు – పాలితులు, గురువు – శిష్యులు, తనవారు – పరాయివారు అన్న భేదభావం లేకుండా అందరితో సౌమ్యంగా ఉంటాడు. ఈ సౌమ్యత, మెతకవైఖరి ఫలితంగా అతను స్వయంగా ప్రశాంతతను అనుభవిస్తూ, ఇతరులందరి కోసం అతను కారుణ్యంగా పరిణమిస్తాడు.

ఈ సౌమ్యత, మెతకవైఖరి మానవుల మధ్య పరస్పర ప్రేమానురాగాలకు, గౌరవ విధేయతలకు, సహాయ సహకారాలకు బాసటగా నిలుస్తుంది. దురుసు ప్రవర్తన, పరుషపదజాలం, కఠిన వైఖరి మానవుల మధ్య విభేదాలు, విద్వేషాలను నూరిపోస్తే, నమ్రత, సౌమ్యత, మెతక వైఖరి మానవుల హృదయాలను ఏకం చేసి ప్రేమానురాగాలు, పరస్పర సహాయ, సానుభూతుల వాతావరణాన్ని సృజిస్తుంది.

కాఠిన్యం, సౌమ్యత, నమ్రతల ఫలితంగా సంభవించే కొన్ని ఇహలోక పరిణామాలివి. వీటిని ప్రతి రోజూ మనం మన నిత్య జీవితంలో, మన చుట్టుప్రక్కల వాతావరణంలో చూస్తూనే ఉంటాము. ఇవేకాకుండా, సౌమ్యత, కఠిన వైఖరుల బ్రహ్మాండమైన పారాలౌకిక ఫలితాలు పరలోకంలో మన ముందుకు రానున్నాయి. తగిన సమయంలో మాత్రమే అవి ప్రదర్శితమవుతాయి. అయితే, ఇహలోక జీవితంలోనే కనబడే పరలోక లాభనష్టాలు, శిక్షా బహుమానాలు ఏవో అర్థం చేసుకోవడానికి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఈ క్రింది ప్రవచనాలే చాలు.

★ **దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా ప్రవచించారని హజ్రత్ అబ్దుల్లాహ్ ఇబ్నె మస్-ఊద్ రజియల్లాహు అన్హు గారు ఉల్లేఖించారు:**

"నరకాగ్నికి నిషిద్ధమైనవాడు, నరకాగ్ని అతడిపై నిషిద్ధమైన వ్యక్తిని గురించి నేను మీకు తెలుపనా?

దుందుడుకు స్వభావం లేకుండా, మెతక వైఖరి కలిగి, ప్రజలతో దగ్గరి సంబంధాలు కలిగి ఉండే ప్రతి వ్యక్తి పై నరకాగ్ని నిషేధించబడింది". (తిర్మిజీ; అబూదావూద్)

సంగ్రహణ:

ఈ హదీసులో "హయ్యునున్", "లయ్యునున్", "ఖరీబున్" అన్న నాలుగు పదాలూ దాదాపు సమానార్థాలు కలిగి సౌమ్యవైఖరికి సంబంధించి వివిధ అర్థాలను ఇస్తున్నాయి. హదీసు సారాంశం ఏమిటంటే, ఒక వ్యక్తి తన స్వభావం రీత్యా

మాతృభూమి విముక్తి కోసం చిన్న వయస్సులోనే బ్రిటీష్ వ్యతిరేక పోరాటాలలో పాల్గొని, 26 ఏళ్ళ చిన్న వయసులో కఠినాతి కఠినమైన శిక్షలను, చిత్రహింసలను చవిచూసి చివరికి ఉరిఖంబమెక్కిన
"మొహమ్మద్ అబ్దుల్ ఖబీర్"కు మా సలాం. (1917-1943)

సామ్యుడై, మంచితనం ద్వారా ప్రజలతో సత్సంబంధాలు కలిగి ఉండి, ప్రజలు కూడా అతని సుగుణాల కారణంగా, ఎలాంటి అరమరికలు లేకుండా అతనితో స్నేహపూర్వక సంబంధాలు కలిగి ఉన్నట్లయితే, అలాంటి వ్యక్తి స్వర్గవాసి. ఇలాంటి వ్యక్తి ఎవరితో మాట్లాడినా ఎంతో సౌమ్యంగా, ప్రేమగా మాట్లాడుతాడు. ఎవరితోనైనా లావాదేవీలు జరిపినా ఎంతో సామరస్యపూర్వకంగా వ్యవహరిస్తాడు. ఇలాంటి వ్యక్తికే నరకం నిషేధించబడింది.

హదీసుల వ్యాఖ్యానాల్లో మాటిమాటికీ ప్రస్తావించబడిన విషయం ఒక్కటే. పవిత్ర ఖుర్ఆన్‌లోని విస్పష్టమైన ఆదేశాలు, దైవ ప్రవక్త మహనీయుల వారి నిరంతర ఉపదేశాల కారణంగా సహాబా రజియల్లాహు అన్‌హుమ్‌ల మనస్సుల్లో నాటుకుపోయిన విషయం ఏమిటంటే, (ధర్మానికి అవసరమైన మౌలిక విషయాలను తెలుకున్న సామాన్య వ్యక్తి కూడా ఈ విషయము ఎరుగును) ఇలాంటి శుభవార్తల సంబంధం కేవలం విశ్వసించి, ధర్మం కోరే అత్యవసర విధుల్ని నెరవేర్చేవారికి మాత్రమే. కాబట్టి ఈ విధమైన శుభవార్తలతో పాటు ఆ షరతును ప్రస్తావించడం జరగదు. (శుభవార్త అంశానికి సంబంధించి ఇదే సరైనది కూడాను) కాని మనోమస్తిష్కాల్లో మాత్రం ఈ షరతు తప్పకుండా సురక్షితంగా, జాగృదావస్థలో ఉండాలి. ఈమాన్ లేకుండా అల్లాహ్ వద్ద ఎటువంటి ఆచరణలు, నైతికతలు స్వీకరించబడవు. ఇదొక తిరుగులేని వాస్తవం.

★ **"కఠినుడు, క్రూరుడు అయిన వ్యక్తి స్వర్గంలోకి ప్రవేశించలేడు" అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ప్రవచించినట్లు హారిస్ బిన్ వహబ్ రజియల్లాహు అన్‌హు గారు ఉల్లేఖించారు. (అబూదావూద్)**

సారాంశం:

హదీసుల్లో ఒక్కొక్కసారి దుష్కార్యాలు, దురలవాట్ల దుర్మార్గాన్ని వివరించేటప్పుడు, ప్రజలు వాటి నుండి సురక్షితంగా ఉండాలన్న ఉద్దేశంతో, "ఇలాంటి ఆచరణలు, అలవాట్లు కలిగిన మనిషి స్వర్గంలోకి ప్రవేశించలేడు" అని చెప్పబడుతుంది. అసలు ఉద్దేశం మాత్రం ఇలాంటి ఆచరణ, అలవాటు ఈమాన్ స్థాయికి వ్యతిరేకమే కాకుండా, స్వర్గప్రవేశానికి ఆటంకాలు సృష్టించేది అని చెప్పడం మాత్రమే. అందుకని స్వర్గాన్ని కాంక్షించే విశ్వాసులు దీన్నుండి చాలా సురక్షితంగా ఉండాల్సిన అవసరముంది.

హారిస్ బిన్ వహబ్ రజియల్లాహు అన్‌హు గారు ఉల్లేఖించిన ఈ హదీసు ఉద్దేశం కూడా ఇదే. కాఠిన్యం, క్రూరత్వం ఈమాన్‌కు వ్యతిరేకం, స్వర్గ మార్గంలో అవరోధాలు సృష్టించే దుష్ట అలవాట్లు. ఒక విశ్వాసిలో ఇవి సుతరామూ ఉండకూడదు. ఇలాంటి దురలవాట్లు కలిగిన ప్రజలు నిజమైన విశ్వాసుల వలే స్వర్గ ప్రవేశం పొందలేరు.

మీ సలహాలు, సందేహాలు,
ఫిర్యాదుల కొరకు సంప్రదించండి

Editor, Paigham e Hidayath,
17-1-391/2/79/A,
Khaja Bagh Colony,
Saidabad, Hyderabad - 500059.
Phone: 9030557865

ఆదర్శ మూర్తి జీవిత చరిత్ర

ఫోట్టో మక్కా

మక్కా వారే ఒప్పందాన్ని అతిక్రమించారు:

హుదేబియాలో జరిగిన ఒప్పందం ప్రకారం విశ్వాసులు, అవిశ్వాసులకు మధ్య 10 సంవత్సరాల వరకు ఎటువంటి యుద్ధము జరుగకూడదు. అలాగే అరబులోని ఇతర తెగలు విశ్వాసుల, అవిశ్వాసుల మిత్ర పక్షాన చేరవచ్చు. కాబట్టి "బనీ ఖుజాఆ" అనే తెగవారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి మిత్ర పక్షాన చేరగా, "బనీ బకర్" అను తెగవారు అవిశ్వాసుల (ఖురైషుల) మిత్ర పక్షాన చేరారు. కొన్ని రోజుల తరువాత 'బనూ బకర్' తెగవారు ఖురైష్‌ల సహకారముతో తమ పాత కక్షలు సాధించడానికి 'బనూ ఖుజాఆ' పై అకస్మిక దాడి చేశారు. వారు తమ ఆత్మ రక్షణ కోసం హరమ్ లోకి ప్రవేశించినా ఖురైష్‌లు వార్ని అక్కడ కూడా వదల్లేదు. పరిస్థితులు కాస్త కుదుటపడగా విశ్వాసుల మిత్ర పక్షమైన బనూ ఖుజాఆ తెగవారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సన్నిధిలో హాజరై వారిపై జరిగిన దౌర్జన్యం గురించి చెప్పుకున్నారు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు వారికి న్యాయం చేకూరుస్తానని మాటిచ్చారు. సహచరులలో ఒకరిని ఖురైష్ వద్దకు పంపించి "మీరు ఒప్పందాన్ని అతిక్రమించి మా మిత్ర పక్షమైన 'బనూ ఖుజాఆ' పై దౌర్జన్యానికి దిగారు. వారిని నిర్దాక్షిణ్యంగా చంపారు. మీరు చేసిన ధన, ప్రాణ నష్టానికి పరిహారము చెల్లించండి లేదా మాతో యుద్ధానికి సిద్ధము కండి" అని హెచ్చరించారు. ఖురైష్‌లు ఈ హెచ్చరికను ఖాతరు చేయలేదు. నష్టపరిహారము చెల్లించేది లేదని, యుద్ధానికి మేము సిద్ధమేనని తేల్చి చెప్పారు.

ఖురైష్ పై దండయాత్ర:

హుదైబియా లో ఇరువర్గాలకు మధ్య జరిగిన ఒప్పంద విధులలో ఒకటి ఏమిటంటే ఎవరైనా ఈ ఒప్పందాన్ని అతిక్రమిస్తే ఈ ఒప్పందము అప్పుడే భంగమైపోతుంది. ఇక వారి మధ్య ఎటువంటి ఒప్పందము లేనట్లే. మరి ఖురైష్‌లు బనూ ఖుజాఅ తెగవారిపై దాడికి దిగి ఒప్పందాన్ని అతిక్రమించడం వల్ల ఇక విశ్వాసులకు, ఖురైష్‌లకు మధ్య జరిగిన ఒప్పందము అంతరించిపోయింది. ఇక దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు తమ మిత్ర పక్షమైన బనూ ఖుజాఆ కు న్యాయం చేకూర్చడానికి ఖురైష్ పై యుద్ధానికి సిద్ధముకమ్మని తమ అనుచరులకు ఆదేశాలు జారీచేశారు. ఇటు అబూ సుఫియాన్ (ఖురైష్ నాయకులలో ఒకరు) సమస్య గంభీరంగా తయారవ్వడాన్ని గుర్తించి, తప్పు తమవైపే ఉందని, తామే బనూ ఖుజాఆ పై దౌర్జనం చేసి ఒప్పందాన్ని అతిక్రమించి సమస్యలు కొనితెచ్చుకున్నామని, నష్టపరిహారము చెల్లించి సమస్యను పరిష్కరించేందుకు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు అవకాశమిచ్చినా తమ అజ్ఞానఅహంకారాల వల్ల అది కూడా చేజార్చుకున్నామని గ్రహించి ప్రవక్త సల్లల్లాహు

అలైహి వసల్లమ్ వారితో చర్చలు జరిపి, యుద్ధ నిర్ణయాన్ని వెన్నక్కితీసుకొమ్మని దరఖాస్తుచేసి, కొత్తగా మరో శాంతి ఒప్పందము చేసే దిశగా వారిని ఒప్పించాలని స్వయంగా మదీనాకు వచ్చారు. కాని ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు మరో ఒప్పందము చేయడం సమంజసము కాదని తలచి వారి ప్రతిపాదనను అంగీకరించక, యుద్ధ సన్నాహాలు మరింత ముమ్మరము చేయాలని తమ అనుయాయులను ఆదేశించారు. హిజ్రీ శఖం 8వ సంవత్సరం రమజాన్ మాసపు 10వ తారీఖున దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు పదివేల మంది సైనికులతో మక్కావైపునకు పయనమయ్యారు.

ఫత్హె మక్కా:

మక్కాలోని కాఫిర్లు, ముష్రికులు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సైన్యాన్ని చూసి ఖంగుతిన్నారు. కనీసం రణరంగములోకి అడుగుపెట్టేందుకు కూడా సాహసించలేకపోయారు. ఎటువంటి పోరాటము లేకుండానే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారికి మక్కాను అప్పగించారు. రమజాన్ 20వ తారీఖున ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు వినయ విధేయతలతో తమ సిరస్సును వంచి, దేవుని గొప్పతనాన్ని కొనియాడుతూ, దేవుని ఏకత్వాన్ని చాటుతూ నిరాడంబరంగా మక్కాలోకి ప్రవేశించారు.

కాబతుల్లాహ్‌కు దగ్గరవుతున్న కొద్దీ అల్లాహ్ మరియు కాబతుల్లాహ్ యొక్క గౌరవమర్యాదలు వారి మనసు మీద ఎంతగా పెనవేసుకున్నాయంటే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి గడ్డం తాము ఎక్కిన ఒంటె వీపుకు తగల సాగింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి మనస్సు అల్లాహ్ ధ్యానంతో ఊగిసలాడిపోయింది. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారు సూరే ఫతహ్ పఠిస్తూ ముందుకు వెళ్ళసాగారు. ఈ సందర్భంగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు దుర్మార్గులను, హింసించినవారిని, బాధలకు గురిచేసినవారిని క్షమించి వదిలేసిన తీరు చరిత్రలో మునుపెన్నడూ జరుగలేదు, ఇక ముందు జరగదు కూడా.

ఆసాల్తైన క్షమాపణ:

చివరకు ఎవరైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని, విశాసులని కష్టపెట్టడంలో హద్దులు మీరిపోయారో, ఎవరినైతే ఇక క్షమించరాదు అని నిర్ణయించుకున్నారో వార్ని కూడా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు క్షమించేశారు. ఉదాహరణకు:

'జుహైర్ ఇబ్నుల్ అస్వద్' ఎవరైతే ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి కుమార్తె అయిన హజ్రత్ జైనబ్ రజియల్లాహు అన్‌హాను హిజ్రత్ చేస్తుండగా ఆపి గర్భిణి అయిన ఆమె కడుపు మీద బల్లెంతో పొడిచి ఆమె చావుకు కారకుడయ్యాడో అతడు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ముందు నిలబడి తమ తప్పుని మన్నించమని ప్రాధేయపడగా అతడ్ని కూడా క్షమించేశారు.

'అబూ సుఫియాన్ బిన్ హారిస్' మరియు 'అబూ సుఫియాన్ బిన్ హరబ్' వీరిద్దరి ముఖాలు కూడా చూడడానికి ఇష్టపడేవారు కాదు. కాని వీళ్ళని కూడా ఈ రోజు అందరితోపాటు క్షమించేశారు.

అబూ లహబ్ ఇద్దరు కుమారులు ఎవరైతే తండ్రి మాట విని తాము వివాహమాడిన దైవ ప్రవక్త

సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఇద్దరు కుమార్తెలకు విడాకులిచ్చారో చివరికి వారిని కూడా క్షమించారు.

ఆసుగ్రహ పర్షన:

ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఒక్క 15 మంది ఎవరైతే రేయింబవళ్ళు విశ్వాసులకు మనశ్శాంతి లేకుండా చేశారో వారిని తప్పా మక్కా వారందరికీ క్షమాపణను ప్రకటించారు. (మళ్ళీ ఆ 15 మందిలో ఆరుగురిని తప్ప అందరినీ క్షమించి వదిలేశారు).

అబూ సుఫియాన్ బిన్ హరబ్ ముందు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారి మీద బద్ద శత్రుత్వం ప్రదర్శించేవాడు. కానీ మక్కాను జయించిన తరువాత ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి వద్దకు వచ్చి ప్రాధేయపడి క్షమాపణకై అర్థించగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు అతడ్ని క్షమించడమే కాకుండా యుద్ధమైదానము వదిలి అతడి ఇంట్లో తలదాచుకున్న వారిని కూడా క్షమింస్తున్నట్లు ప్రకటించారు. అతడు సిఫారసు చేసిన వారందరినీ క్షమించారు.

అంతే కాదు ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి అనుచరులలో ఒకరైన హజ్రత్ సాద్ బిన్ ఉబాదా రజియల్లాహు అన్హు గారు "అల్ యౌము యౌముల్ మల్హమా" అనగా ఇవాళ ప్రతీకారము తీర్చుకునే రోజు అని నినాదాలు చేస్తున్నారని ప్రవక్త గారికి ఫిరియాదు చేయగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు హజ్రత్ సాద్ బిన్ ఉబాదా రజియల్లాహు అన్హు గారిని పిలిచి మందలించి అల్ యౌము యౌముల్ మర్హమా అనగా ఇది అందర్ని క్షమించే రోజు అని నినదించమని అన్నారు.

అబూ సుఫియాన్ బిన్ హరబ్ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ గారిని అవమానించేవాడు, వారిని అన్ని విధాల కష్టపెట్టేవాడు. అతడు దైవ ప్రవక్త హజ్రత్ యూసుఫ్ అలైహిస్సలామ్ గారితో వారి అన్నలు ఏవిధంగా క్షమాపణ కోరుకున్నారు అదే విధంగా అతడు కూడా "**తల్లాహి లకద్ ఆసరకల్లాహు అలైనా వ ఇన్ కున్నా లఖాతియీన్**" (అల్లాహ్ తోడు ! వాస్తవంగా, అల్లాహ్ నీకు మాపై ఔన్నత్యాన్ని ప్రసాదించాడు. మరియు నిశ్చయంగా మేము అపరాధులము) అంటూ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సమక్షాన హాజరయ్యాడు. ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు కూడా "**లా తస్రీబ అలైకుముల్ యౌమ్ యగ్ఫిరుల్లాహు లకుమ్ వహువ అర్హమురాహిమీన్**" (ఈ రోజు మీపై ఎలాంటి నిందలేదు. అల్లాహ్ మిమల్ని క్షమించుగాక ! ఆయన కరుణించే వారిలో అందరికంటే ఉత్తమమైన కారుణ్యమూర్తి !) అంటూ అతడ్ని క్షమించడమే కాకుండా అతడ్ని క్షమించమని అల్లాహ్ తో ప్రార్థించారు.

కాబతుల్లాహ్ లోకి ప్రవేశించి నమాజు చేసిన తరువాత ఉస్మాన్ బిన్ అబూ తల్హాను పిలిపించి అతడ్ని క్షమించడమే కాకుండా అతడికి కాబతుల్లాహ్ యొక్క తాళాలు ఇచ్చి "ఇక పై కాబతుల్లాహ్ బాగోగులు చూసుకునే సౌభాగ్యం మీ ఇంటి వారిదే"నని అన్నారు.

అలాగే అత్తాబ్ బిన్ ఉసైబ్‌ను షమించి అతడ్నే మక్కా నగరానికి గవర్నర్‌గా నియమించారు.

వనితావని

హజ్రత్ ఉమ్మే కుల్‌సూమ్ బిన్తె రసూలుల్లాహ్

ఉమ్మె కుల్‌సూమ్ రజియల్లాహు అన్‌హా మహనీయ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి మూడవ కుమార్తె. ఆమె దైవదౌత్యానికి ముందు పుట్టారు. ఆమె వివాహం తన పిన తండ్రి కొడుకు ఉతైబా బిన్ అబూ లహబ్‌తో జరిగింది. దైవ ప్రవక్తకు దైవ దౌత్యం లభించి, ఇస్లాం ధర్మప్రచారం చేయనారంభించి నపుడు అబూ లహబ్, అతని భార్య ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్‌కు బద్ధ శత్రువు లయ్యారు. దైవప్రవక్తను హింసించడంలో ప్రముఖ పాత్ర వహించారు. అప్పుడే సూరే లహబ్ అవతరించింది. అబూ లహబ్ కోపము కట్టలు తెంచుకుంది. కుమారుడు ఉత్బా వివాహములో రుఖయ్యా, మరో కుమారుడు ఉతైబా వివాహములో ఉమ్మె కుల్‌సూమ్ ఉన్నారు. అబూ లహబ్ తన ఇద్దరు కుమారుల్ని పిలిచి ఇలా అన్నాడు: "మీరు ముహమ్మద్ (సల్లల్లాహు అలైహి వసల్లమ్) కుమార్తెలకు విడాకులివ్వకపోతే నాతోపాటు ఉండే అర్హత మీకు లేదు."

ఇద్దరు పుత్రులు, దుర్మార్గుడైన తండ్రి ఆజ్ఞను శిరసావహిస్తూ ఉత్బా రుఖయ్యాకు, ఉతైబా ఉమ్మె కుల్‌సూమ్‌కు విడాకులిచ్చారు.

విడాకులు పొందిన తరువాత హజ్రత్ రుఖయ్యా రజియల్లాహు అన్‌హా గారి వివాహము హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హును గారితో జరిగింది. వివాహమైన కొన్నేళ్లకే ఆమె మరణించారు. ఆమె మరణంతో హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హు గారు చాలా దు:ఖితులయ్యారు. ఆ రోజుల్లోనే హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు గారి కుమార్తె హజ్రత్ హఫ్‌సా రజియల్లాహు అన్‌హా వితంతువయ్యారు. ఆయన తన కుమార్తె హఫ్‌సాను చేసుకోమని హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హును కోరారు. కాని ఉస్మాన్ నిరాకరించారు. ఈ విషయం దైవ ప్రవక్త హజ్రత్ ముహమ్మద్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారికి తెలియగా వారు హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు గారితో ఇలా అన్నారు: "నేను హఫ్‌సా కోసం ఉస్మాన్ కంటే ఉత్తమ వ్యక్తి సంబంధం చూపిస్తాను, ఉస్మాన్ కోసం హఫ్‌సా కన్నా ఉత్తమ సంబంధం చూపిస్తాను. హఫ్‌సా నికాహ్ నాతో జరిపించండి. నా కుమార్తె ఉమ్మె కుల్‌సూమ్ వివాహం ఉస్మాన్‌తో జరిపిస్తాను. హజ్రత్ ఉమర్ రజియల్లాహు అన్‌హు గారు వెంటనే అంగీకరించారు. కనుక హజ్రత్ హఫ్‌సా రజియల్లాహు అన్‌హా గారి నికాహ్ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారితో జరిగింది. హజ్రత్ ఉమ్మె కుల్‌సూమ్ రజియల్లాహు అన్‌హా గారి నికాహ్ హజ్రత్ ఉస్మాన్ రజియల్లాహు అన్‌హుతో జరిపించారు.

హజ్రత్ ఉమ్మె కుల్‌సూమ్ ఈ వివాహము తరువాత ఆరేళ్లు జీవించారు. హిజ్రీ 9వ శకంలో షాబాన్ నెలలో మరణించారు. హజ్రత్ సఫియ్యా బిన్తె అబ్దుల్ ముత్తలిబ్, ఉమ్మె అతియ్యా, అస్మా

జాతీయోద్యమంలో పాల్గొని 18 మాసాల జైలు శిక్షతో ఆరంభమై శుమారు ఆరేండ్ల జైలుజీవితాన్ని అనుభవించిన తెలుగు బిడ్డ, మహాత్ముడి స్ఫూర్తితో జాతీయోద్యమ లక్ష్యంగా గుంటూరు జిల్లా తెనాలిలో తొలి ఖాదీ షాపును ఆరంభించి దాన్ని ఉద్యమకారుల రహస్య కూడలి కేంద్రంగా చేసి పోరాటము సాగిస్తూ "ఖద్దర్ ఇస్మాయిల్" గా ప్రసిద్ధి చెందిన **"ముహమ్మద్ ఇస్మాయిల్"**కు మా సలాం. (1892-1948)

బిన్తె ఉమైస్ దైవప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఆజ్ఞానుసారం గుసుల్ చేయించారు. కఫన్ కోసం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ తన దుప్పటినిచ్చారు. స్వయంగా జనాజా నమాజు చేయించారు. హజ్రత్ అలీ, అబూ తల్హా, ఉసామా బిన్ జైద్, ఫజ్ల్ బిన్ అబ్బాస్ (రజి) సమాధిలో దిగారు. జన్నతుల్ బఖీలో ఖననం చేశారు.

హజ్రత్ అనస్ బిన్ మాలిక్ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం ప్రకారం ఉమ్మె కుల్సూమ్ రజియల్లాహు అన్హాను సమాధిలో దించినప్పుడు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ అక్కడే ఉన్నారు. ఆయన కళ్లలో కన్నీటి ధారలు కారసాగాయి. ఉమ్మె కుల్సూమ్ రజియల్లాహు అన్హాకు సంతానము కలుగలేదు.

రజియల్లాహు తఆలా అన్హా వ అన్హుమ్

మీ సంవత్సరపు చందా మా బ్యాంక్ అకౌంట్‌లో జమచేయగలరు...

మా

బ్యాంక్ ఎకౌంట్ వివరాలు

Ac. no:035210011034204
MOHD ABDUL QAVI,
ANDHRA BANK,
MALAKPET BRANCH
IFSC Code: ANDB0000352

• చిన్న వయస్సులో భర్తను కోల్పోయినా పునర్వివాహం చేసుకోకుండా బిడ్డలైన మౌలానా ముహమ్మద్ అలీ, మౌలానా షౌకత్ అలీల భవిష్యత్తు మీద దృష్టి సారించి, వారిని జాతీయోద్యమ నేతలుగా తీర్చిదిద్దిన,

• బిడ్డలను పోలీసులు నిర్భంధించగా "మాతృదేశం, జాతి జనుల కోసం కష్టనష్టాలను భరించేందుకు దేవుడు తన బిడ్డలను ఎంపిక చేయడం నిజంగా గర్వించదగిన విషయం" అంటూ ఇతరులకు స్ఫూర్తిగా నిలచిన,

• "నా బిడ్డలు ప్రభుత్వ ప్రతిపాదనలను అంగీకరిస్తే, నిస్సందేహంగా నేనే వారి గొంతు పిసికి చంపేస్తాను" అంటూ లొంగుబాటకు ప్రతిపాదనను తెచ్చిన పోలీసు అధికారులను వచ్చిన దారిన పొమ్మని తరిమిన,

• 1917లో గాంధీజీ చే 'అమ్మ' అని పిలవబడి జాతీయోద్యమకారులలో "బీబీ అమ్మ" అని ప్రసిద్ధి చెందిన,

• మహాత్ముడు నిర్వహించిన పర్యటనలకు అవసరమైన నిధులను సమకూరుస్తూ, కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనడమే కాకుండా వాటిలో నిర్మాణాత్మక పాత్రను పోషిస్తూ, ప్రసంగాలు చేస్తూ "భారతదేశపు కుక్కలు, పిల్లలు కూడా బానిసత్వపు సంకెళ్ళలో బందీలుగా ఉండరాదని" ప్రకటించిన,

• అనారోగ్యం, వృద్ధాప్యం, పోలీసుల ఆగడాలను ఏమాత్రం లెక్క చేయకుండా జాతీయోద్యమంలో ఆఖరి క్షణం వరకు చురుకైన పాత్ర నిర్వహించిన **"ఆబిదా బానూ బేగం"**కు మా సలామ్. (1852-1924)

వజూ యొక్క ఆదాబ్

ఆదాబ్ అంటే అర్థము ఇవి సున్నత్ అయితే కావు కాని ముస్తహబ్ అనగా అబీలషణీయమైనవి. వాటిని అనుసరించడం వల్ల ఎక్కువ పుణ్యము లభిస్తుంది. వాటిని అనుసరించకున్నా వజూ అయిపోతుంది.

వజూలో 14 విషయాలు అభిలషణీయమైనవి:

1. ఎత్తయిన చోట కూర్చొని వజూ చేయడం.

మనం వజూ చేయడానికి ఉపయోగించిన నీళ్ళు మన వంటిపై, మన దుస్తులపై పడకుండా జగ్రత్త పడేందుకు ఏదైనా ఎత్తయిన చోట కూర్చుని వజూ చేయడం ముస్తహబ్ అని విద్వాంసులు పేర్కొన్నారు.

2. ఖిబ్లా వైపుకు తిరిగి వజూ చేయడం.

ఖిబ్లా వైపుకు తిరిగి నమాజు చేసినట్లు జుబహ్ చేసేటప్పుడు, దుఆ చేసేటప్పుడు ఖిబ్లా వైపుకు తిరిగి చేయడం ముస్తహబ్. వజూ కూడా వీటన్నిటిలానే ఓ ధార్మిక ఆచారము కాబట్టి వజూ చేసేటప్పుడు ఖిబ్లా వైపుకు తిరిగి చేయడం ముస్తహబ్.

3. అవసరానికి తప్ప వజూలో ఇతరుల సాయాన్ని అర్థించకపోవడం.

ఎటువంటి అవసరము లేకుండా ఇతరుల సాయంతో వజూ చేయడం ఇది మనిషి బద్దకాన్ని అలాగే అతడి గర్వాన్ని తెలియజేస్తుంది. ఆరాధన విషయంలో బద్దకించడం ఇది చాలా చెడ్డ విషయం. అందుకే స్వయంగా వజూ చేసుకునే శక్తి ఉన్నప్పుడు మనిషి స్వతహాగా ఎవరి సాయము లేకుండా వజూ చేసుకోవాలి. ఏవైనా అనివార్య కారణాల వల్ల స్వయంగా వజూ చేసుకోలేకపోతే ఇతరుల సాయంతో వజూ చేయడంలో తప్పు లేదు. స్వయంగా దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు కూడా కొన్ని సందర్భాలలో ఇతరుల సాయముతో వజూ చేశారు. ఇబ్నె మాజహ్ హదీస్ 391 ప్రకారం హజ్రత్ సఫ్వాన్ బిన్ అస్సాల్ రజియల్లాహు అన్హు గారు కొన్ని సార్లు ప్రయాణము చేస్తున్నప్పుడు, కొన్ని సార్లు ఇంటి దగ్గర కూడానూ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారికి వజూ చేయించే వారు.

4. లౌకిక మాటలు మాట్లాడకూడదు.

వజూ అనేది ఓ ఆరాధన. కాబట్టి వజూలో సాధ్యమైనంత వరకు లౌకిక మాటలకు దూరంగా ఉండడం ముస్తహబ్.

5. మనసుతో, నోటితో రెండిటితో సంకల్పము చేసుకోవడం.

అసలు సంకల్పము అనేది మనసుతో చేస్తారు. మనసులోని సంకల్పము పైనే మనిషి ఆరాధనలు ఆధారపడి ఉంటాయి. కాని మనం గమనించినట్లయితే మనం ఎన్నో సార్లు ఏదో ధ్యాసలో వస్తాము, ఏదో సాధారణంగా కాళ్ళు చేతులు కడుకుంటున్నట్లు వజూ చేసేస్తాము. అలా చేసినా వజూ అయిపోతుంది కాని అది పరిపూర్ణ వజూ అనిపించుకోదు. కేవలం మనిషిలోని ఈ

బ్రిటీషర్లు కుక్కలు, వారిని నాకినంతసేపు మిమల్ని కాలితో కొడతారు, వారిని కొడితే మిమ్మల్ని నాకడం మొదలెడతారు అని విద్యార్థి దశలోనే నినదించిన, సైమన్ కమీషన్ బృందం ఓడ దిగుతుండగానే పోలీసు వలయాన్ని ఛేదించి ముదుకెళ్ళి 'సైమన్ గోబ్యాక్' అంటూ సంచలనం సృష్టించిన, ఆంగ్ల ప్రభుత్వాన్ని భయకంపితుల్ని చేసిన "క్విట్ ఇండియా" నినాదం సృష్టికర్తగా ఖ్యాతిగడించిన
"యూసుఫ్ జఫర్ మెహర్ అలీ"కు మా సలాం. (1903-1950)

అశ్రద్ధను దూరం చేయడం కోసం, ధ్యాసను పూర్తిగా ఇటువైపుకు మళ్ళించడం కోసం మనసుతో సంకల్పించుకునేటప్పుడు నోటితోనూ సంకల్పించుకోవడం మంచిది.

6. హదీసుల్లో ప్రస్తావించబడిన దుఆలు చదవడం.

హదీసుల్లో ప్రస్తావించబడిన దుఆలను చదువుతూ వజూ చేయడం ముస్తహబ్. ఉదాహరణకు ముస్లిం హదీస్ 1799 ప్రకారం హజ్రత్ అబుల్లాహ్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు గారు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారిని (సూరే ఆలే ఇమ్రాన్ 190వ వచనము) **"ఇన్న ఫీ ఖల్కిస్ సమావాతి వల్ అర్జి వఖ్తిలాఫిల్ లైలి వన్ నహారి లఆయాతున్ లిఉలిల్ అల్బాబ్"** పఠిస్తూ వజూ చేస్తుండగా చూశారు.

అలాగే ఇబ్నె మాజహ్ హదీస్ 469 ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా సెలవిచ్చారు: "ఏ వ్యక్తి అయితే చక్కగా వజూ చేసి మూడు సార్లు 'అష్‌హదు అల్లాఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లాషరీకలహూ వఅష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వరసూలుహూ' చదువుతాడో అతడి కొరకు స్వర్గపు 8 ద్వారాలూ తెరువబడతాయి. ఇక అతడు తనకు ఇష్టమొచ్చిన ద్వారము నుండి ప్రవేశించవచ్చు.

కాబట్టి హదీసుల్లో ప్రస్తావించబడిన ఇటువంటి దుఆలను పఠిస్తూ వజూ చేయాడం ముస్తహబ్.

7. ప్రతీ అవయవాన్ని కడుగుతూ బిస్మిల్లాహ్ చదవడం.

వజూకు ముందు దుఆ చదవడం ఒక అదబ్ అయితే ప్రతీ అవయవాన్ని కడుగుతూ బిస్మిల్లాహ్ చదవడం ఇంకో అదబ్. దారకుత్నీ, బైహఖీ మరియు ముసన్నఫ్ ఇబ్నె అబీ షైబహ్ తదితర గ్రంథాలలో హజ్రత్ అబూ హురైరహ్ రజియల్లాహు అన్హు గారిచే ఉల్లేఖించబడిన ఓ హదీసు ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఇలా ఉపదేశించారు: ఏ వ్యక్తి అయితే అల్లాహ్ నామముతో వజూ చేస్తాడో అతడి పూర్తి శరీరము పరిశుద్ధమవుతుంది. ఎవరైతే అల్లాహ్ నామముతో వజూ చేయడో అతడు వజూ చేసేటప్పుడు తడిపిన (నాలుగు) అవయవాలు మాత్రమే పరిశుద్ధమవుతాయి.

8. చెవుల మసాహ్ చేసేటప్పుడు తమ చిటికెన వేలును చెవి రంధ్రములో దాఖలు చేయడం.

తలపై మసాహ్ చేసిన తరువాత చేతి వేళ్ళను చెవి రంధ్రములో దాఖలు చేసి మసాహ్ చేయడం ముస్తహబ్. అబూదావూద్ మరియు ఇబ్నె మాజహ్ లోని ఓ ఉల్లేఖనం ప్రకారం ఓ వ్యక్తి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి సన్నిధిలో హాజరై ఓ దైవ ప్రవక్తా ! వజూ ఎలా చేయాలి? అని ప్రశ్నించగా ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు నీళ్ళు తెప్పించి అతడికి వజూ చేసి చూపించారు. అందులో వారు తలపై మసాహ్ చేసిన తరువాత తమ చూపుడు వేళ్ళతో తమ చెవి లోపని భాగాన, తమ బొటను వేళ్ళతో చెవి వెలుపలి (వెనుక) భాగాన మసాహ్ చేశారు.

9. వదులైన (లూజ్ గా ఉన్న) చేతి ఉంగరాన్ని

స్వరాజ్యం కాదు కావాల్సింది సంపూర్ణ స్వరాజ్యం అంటూ ఎలుగెత్తిచాటి మహాత్ముడి అభిప్రాయానికి వ్యతిరేకంగా సభకుల్ని ఆకట్టుకుని జాతీయ కాంగ్రెస్ సమావేశాలలో గాంధీజిను సైతం కలవర పెట్టిన చిచ్చర పిడుగు, పోరబాటను ఎంచుకుని అహింసా సిద్ధాంతాలు అన్ని సమయాలలో అనుసరించదగినవి కావంటూ నికచ్చి అభిప్రాయాలను వెల్లడించి స్వయంగా గాంధీజీ ప్రశంసలందుమున్న
"మౌలానా హస్రత్ మొహాని"కు మా సలాం. (1878-1951)

ముందుకి వెనక్కి కదిలించడం.

వజూలో ముఖాన్ని, చేతుల్ని, కాళ్ళని పూర్తిగా తడపాలి. ఒక్క వెంట్రుకంత భాగము కూడా పొడిగా ఉన్నా వజూ కానట్లే. అందుకే బిగుసుగా ఉన్న ఉంగరాన్ని ముందుకీ వెనక్కి కదిలించి దాని క్రింద కూడా నీళ్ళు చేరేట్లు చూడడం సున్నత్. దీనికి సంబంధించిన హదీసు వజూ యొక్క సున్నతులు ప్రస్తావించినప్పుడు మీరు చదివారు. ఇక ఉంగరము లేదా స్త్రీలు ధరించే కాలి మెట్టెలు వదులుగా (లూజుగా) ఉంటే వాటి క్రింద నీరు వాటంతట అదే చేరిపోతుంది. ప్రత్యేకించి వాటిని ముందుకీ వెనక్కి కదిలించాల్సిన అవసరము లేదు. అయినప్పటికీ వదులుగా ఉన్న ఉంగరాన్ని కూడా ముందుకీ వెనక్కి కదిలించడం ముస్తహబ్.

10. పుక్కిలించేటప్పుడు, ముక్కులో నీళ్ళు పోసేటప్పుడు కుడిచేతితో నీళ్ళు తీసుకోవడం.

11. ముక్కును ఎడమ చేతితో కడగడం.

అబూదావూద్ హదీస్ 33 ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు శుభ్రము చేయడానికి, ఆహారము సేవించడానికి కుడిచేతిని ఉపయోగించేవారు. అలాగే ఖిలాల్ చేయడానికి, కడగడానికి ఎడమ చేతిని ఉపయోగించేవారు. కాబట్టి వజూలో పుక్కిలించేటప్పుడు, ముక్కులో నీళ్ళు పోసేటప్పుడు కుడిచేతిని వాడాలి. ముక్కును శుభ్రము చేసేటప్పుడు ఎడమచేతిని ఉపయోగించాలి.

12. ఎటువంటి ఇబ్బంది లేకపోతే నమాజు వేళ కాకముందే వజూ చేసుకోవడం.

సాధారణంగా మనం నమాజు వేళ అయిన తరువాతనే వజూ చేస్తాము. కాని ఎప్పుడూ వజూతో ఉండడం ఇది ముస్తహబ్. ఇది ఎంతో ఉన్నతమైన కార్యము. ఎల్లప్పుడూ వజూతోటి ఉండడం ఇది కేవలం విశ్వాసుల లక్షణం మరియు వారికే ఇది సాధ్యం అని దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు తెలిపినట్లు వారిచే విడిపింపబడ్డ బానిస హజ్రత్ సౌబాన్ రజియల్లాహు అన్హు గారు తెలిపారు.

ఈ హదీసు ప్రకారం ఎల్లప్పుడూ వజూతో ఉండడం ఇది ఒక నిజమైన విశ్వాసి యొక్క చిహ్నం. కాబట్టి మనం కూడా ఎల్లప్పుడూ వజూతో ఉండేందుకు ప్రయత్నిద్దాం. అలాగే నమాజు వేళ కాకముందే వజూ చేసి సిద్ధముగా ఉండడం ఇది అతడి మనసులో నమాజుకున్న ప్రాముఖ్యతకు ఆధారము. కాబట్టి ఎటువంటి ఇబ్బంది లేకపోతే నమాజుకు వేళ కాకుండానే వజూ చేసుకోవడం ముస్తహబ్.

13. వజూ చేసిన తరువాత కలిమ ఎ షహాదత్ చదవడం.

మంచిగా వజూ చేసిన తరువాత మూడు సార్లు "అష్‌హదు అల్లాఇలాహ ఇల్లల్లాహు వహ్‌దహూ లాషరీకలహూ వ అష్‌హదు అన్న ముహమ్మదన్ అబ్దుహూ వరసూలుహూ" చదివితే స్వర్గపు 8 ద్వారాలూ అతడి కొరకు తెరువబడతాయని మనం ఇదే వ్యాసములో ప్రస్తావించబడిన హజ్రత్ అనస్ ఇబ్నె మాలిక్ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనంలో చదివాము. కాబట్టి వజూ చేసిన తరువాత ఈ దుఆ ను చదవడం మరువరాదు.

14. వజూ చేసిన తరువాత మిగిలిన నీళ్ళను నిలబడి త్రాగడం. మరియు ఈ దుఆ చదవడం

"అల్లాహుమ్మజ్ అల్నీ మినత్తవ్వాబీన్ వజ్అల్నీ మినల్ ముతతహ్హిరీన్:

వజూ చేసిన తరువాత మిగిలిన నీళ్ళను నిలబడి త్రాగడం ముస్తహబ్. దీనికి ఆధారం ముసన్నఫ్ ఇబ్నె అబీ షైబహ్ లో ప్రస్తావించబడిన హజ్రత్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు గారి ఉల్లేఖనం. దాని సారాంశము ఏమిటంటే హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు గారు వజూ చేసిన తరువాత మిగిలిన నీళ్ళను నిలబడి త్రాగి నీకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు వజూ చేసే విధానాన్ని నేర్పించడానికే నీ ముందు వజూ చేసానని అన్నారు.

అలాగే ముసన్నఫ్ ఇబ్నె అబీ షైబహ్ లోనే మరో ఉల్లేఖనం ప్రకారం హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు గారు వజూ చేసిన తరువాత "అష్హదు అల్లాఇలాహ ఇల్లల్లాహు వహ్దహూ లాషరీకలహూ వ అష్హదు అన్న ముహ్మదన్ అబ్దుహూ వరసూలుహూ" పఠించి ఆపై "రబ్బి జఅల్నీ మినత్తవ్వాబీన్ వజ్అల్నీ మినల్ ముతతహ్హిరీన్" అని దుఆ చదివారు.

వజూ లో ఈ ఆరు విషయాలు 'మక్రూహ్' అన్యగా అయిష్టకరమైనవి:

1. నీళ్ళు వృధాచేయడం; 2. మరీ తక్కువ నీటిని వాడడం:

వజూ చేసేటప్పుడు నీటిని వృధా చేయడం (అనగా అవసరానికి మించి నీటిని వాడడం) అలాగే అవసరానికి తగినంత నీటిని వాడకపోవడం రెండూ అయిష్టకరమైన కార్యాలే. ముస్లిం హదీస్ 763 ప్రకారం హజ్రత్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు గారు ఒక రాత్రి దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారి ఇంట్లో గడిపారు. తహజ్జుద్ వేళ దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు వజూ చేస్తుండగా వారు గమనించారు, ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు నీటిని వృధాగా ఖర్చు చేయలేదు, అలాగే తక్కువ మోతాదులోనూ ఖర్చుపెట్టలేదు. సరిగ్గా వజూ చేయడానికి ఎంతైతే నీటి అవసర ముంటుంతో అంతే మోతాదులో నీటిని వాడారు.

3. ముఖముపై నీళ్ళు కొట్టుకోవడం.

సుననే అబీదావూద్ హదీస్ 117 ప్రకారం హజ్రత్ అలీ రజియల్లాహు అన్హు హజ్రత్ ఇబ్నె అబ్బాస్ రజియల్లాహు అన్హు గారి వద్దకు వచ్చి కాలకృత్యాలు తీర్చుకుని వజూ కోసం నీళ్ళు తెప్పించారు. ఆ తరువాత వారిని సంభోదిస్తూ నీకు దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు ఎలా వజూ చేసేవారో చూపించనా? అని వజూ చేయడం ఆరంభించారు. వారు ముఖాన్ని కడిగేటప్పుడు కుడిచేతిలో నీళ్ళు తీసుకుని తమ నుదుటిపై పోసి ముఖముపై జారనిచ్చారు. కాబట్టి ముఖము కడిగేటప్పుడు నీటిని ముఖముపై కొట్టుకోకూడదు. చేతిలో నీళ్ళు తీసుకుని నుదుటిపై నుండి నీళ్ళు ముఖముపైకి జార్చాలి.

అలాగే సలఫ్ సాలిహీన్ ముఖముపై నీళ్ళు కొట్టుకోవడాన్ని మక్రూహ్ (అయిష్టకరమైన కార్యము) గా భావించేవారని, అలాకాకుండా ముఖముపై నీటిని కొంచం కొంచం అద్దుకునే వారని ముసన్నఫ్ ఇబ్నె అబీ షైబహ్ లో హజ్రత్ ఇబ్రాహీమ్ తాబయీ గారిచే ఉల్లేఖించబడింది.

విద్యార్థి దశలోనే బ్రిటీషర్ల "డేంజర్ మ్యాన్" జాబితాలో చేరిన, విద్యాభ్యాసాన్ని వదిలి జాతీయ్య కాంగ్రెస్ సభ్యుడిగా చేరి ఖిలాఫత్-సహాయ నిరాకరణోద్యమంలో క్రియాశీలకపాత్ర వహించిన, యుద్ధ వ్యతిరేక సత్యాగ్రహ ఉద్యమాన్ని నిర్వహించి పదేండ్లకు పైగా జైలు శిక్షను అనుభవించిన, స్వాతంత్ర్యం లభించాక నెహ్రూ మంత్రి వర్గంలో పలు ప్రధాన పాత్రలను సమర్థవంతంగా నిర్వహించి భారత ప్రధాని గా పండిత్ నెహ్రూ తరువాత ఎవరు? అన్న ప్రశ్నకు సమాధానంగా నిలచిన "**రఫీ అహ్మద్ కిద్వాయ్**"కు మా సలాం.
(1894-1954)

4. వజూ చేస్తూ లౌకిక విషయాలు మాట్లాడడం.

వజూ ఇదొక ఆరాధన. దీన్ని దైవ నామ స్మరణము మరియు హదీసుల్లో ప్రస్తావించబడిన దుఆలు పఠిస్తూ చేయడం ముస్తహబ్. దానికి విరుద్ధముగా లౌకిక విషయాలు చర్చిస్తూ చేయడం మక్రూహ్ అవుతుంది.

5. ఎటువంటి అవసరము లేకుండా ఇతరులతో వజూ చేయించుకోవడం.

ఎవరి ఆధారము లేకుండా వజూ స్వయంగా చేయడం ముస్తహబ్ అని ఇదే వ్యాసంలో మీరు చదివారు. దానికి విరుద్ధముగా ఎవరైనా ఎటువంటి అవసరము లేకుండానే ఇతరుల సాయంతో వజూ చేస్తే అది మక్రూహ్ అవుతుంది. ముసన్నఫ్ ఇబ్నె అబీ షైబహ్ హదీస్ 2045 ప్రకారం దైవ ప్రవక్త సల్లల్లాహు అలైహి వసల్లమ్ వారు రెండు పనులు స్వయంగా చేయడం ఇష్టపడేవారు. వాటిని ఇతరులతో చేయించుకునేవారు కాదు. ఒకటి పేదలకు దానం చేయడం. ఇతరులకిచ్చి దానం చేయించడం కన్నా స్వయంగా వెళ్ళి దానం చేసి రావడానికి వారు ఇష్టపడేవారు. రెండవది రాత్రి వజూ కొరకు స్వయంగా ఏర్పాట్లు చేసుకునేందుకు ఇష్టపడేవారు. ఇంట్లో వాళ్ళతో చేయించుకునేవారు కాదు. కాబట్టి మనం కూడా ప్రవక్త వారి బాటన నడిచేందుకు ప్రయత్నించాలి.

6. విడివిడిగా నీళ్ళు తీసుకుని మూడు సార్లు తలపై మసాహ్ చేయడం.

విడిగా నీళ్ళు తీసుకుని తలపై ఒకసారి మసాహ్ చేయడం సున్నత్ అని వజూ లోని సున్నత్‌లను ప్రస్తావించినప్పుడు మీరు చదివేఉంటారు. కాబట్టి నీటితో ఒక్క సారి మాత్రమే తలపై మసాహ్ చేయాలి. ఇక ఎవరైనా ఇతర అవయవాలను మూడు మూడు సార్లు కడిగినట్లు మూడు మూడు సార్లు నీళ్ళు తీసుకుని తలపై మసాహ్ చేస్తే అది ఇస్రాఫ్ అనగా నీటిని వృధా చేసినట్లుగా పరిగణించబడుతుంది. మరి వజూలో నీటిని వృధాగా ఖర్చుచేయడం మక్రూహ్ అని మనం క్రిందటి పేజీలోనే తెలుసుకున్నాము. కాబట్టి అలా చేయరాదు.

గౌరవనీయులైన పాఠకులారా !

మీ వద్దకు క్రమం తప్పకుండా పైగామ్ ఎ హిదాయత్ మాసపత్రిక పంపబడుతోంది. 85 శాతం మంది బకాయిలు చెల్లించ వలసియున్నది. కాబట్టి వాటిని చెల్లించవలసిందిగా మనవి చేసుకుంటున్నాము. మీ మెంబర్‌షిప్ వివరాలు కవర్ పై అతికించిన మీ అడ్రస్ పై లైన్‌లో ఉంటాయి. మొదటి లైన్‌లో మీరు ఎప్పటి వరకు డబ్బులు చెల్లించారు, ఆ తరువాత మీ మెంబర్‌షిప్ నెంబర్, ఆ తరువాత మీ పూర్తి అడ్రస్ ఉంటుంది. దయచేసి మీరు గనక బకాయి చెల్లించాల్సి ఉంటే వెంటనే మా అడ్రస్‌కు మనిఆడర్ లేదా మా బ్యాంక్ అకౌంట్‌లో డిపాజిట్ చేయగలరు. అలాగే ఎం.వో ద్వారా చందా పంపే పాఠకులు తమ ఇంటి నెంబరు, పోస్టాఫీసు పిన్‌కోడ్ నెంబరు తదితర పూర్తి వివరాలు తమ చిరునామాలో తెలియపరచ వలెను. అలాగే మాకు చందా అందిన వెంటనే మీరిచ్చిన చిరునామాకు పత్రికను తప్పక పంపిస్తాము. అనుకోని కారణాల వల్ల మీకు పత్రిక అందనట్లయితే మాకు తప్పక తెలియజేయగలరు.

– పైగామ్ ఎ హిదాయత్ టీమ్

దెర్సే ఖుర్ఆన్

సూరే హుజ్రాత్

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

బిస్మిల్లా హిర్రహ్మా నిర్రహీమ్

షురూ అల్లాహ్ కే నామ్ సే జో బడా మెహెర్బాన్ ఔర్ బేహద్ రహమ్ కర్నే వాలా హై.

إِنَّ الَّذِينَ يُنَادُونَكَ مِن وَرَاءِ الْحُجُرَاتِ أَكْثَرُهُمْ لَا يَعْقِلُونَ

ఇన్నల్ లజీన యునాదూనక మిన్ వరాయిల్ హుజురాతి అక్సరుహుమ్ లా యాకిలూన్

(అయ్ పైగంబర్ !) జో లోగ్ తుమ్హే హుజ్రోం కే పీఛే సే ఆవాజ్ దేతే హైం ఉన్మే సే అక్సర్ కో అకల్ నహీ హై.

బనూ తమీమ్ కే జిస్ వఫ్ద్ కా జికర్ కియా గయా వో దోపెహెర్ కే వఖ్త్ మదీనా మునవ్వరహ్ పహుంచా థా. జబ్కే హుజూర్ నబి ఎ కరీమ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ ఆరామ్ ఫర్మారహే థే. యే లోగ్ ఆదాబ్ సే నా వాకిఫ్ థే. ఇస్లియే ఉన్మే సే కుఛ్ లోగోం నే ఆప్ కే ఘర్ కే బాహర్ హీ సే ఆప్ కో పుకార్నా షురూ కర్దియా. ఉస్ పర్ ఇస్ ఆయత్ మే తమ్బీహ్ ఫర్మాయీ గయీ హై. ఔర్ ఆగే ఫర్మాయా గయా....

وَلَوْ أَنَّهُمْ صَبَرُوا حَتَّىٰ تَخْرُجَ إِلَيْهِمْ لَكَانَ خَيْرًا لَّهُمْ وَاللَّهُ غَفُورٌ رَّحِيمٌ

వలొ అన్నహుమ్ సబరూ హత్తా తఖ్రుజ ఇలైహిమ్ లకాన ఖైరల్లహుమ్ వల్లాహు గఫూరుర్ రహీమ్

ఔర్ అగర్ యే లోగ్ ఉస్ వఖ్త్ తక్ సబర్ కర్తే జబ్ తక్ తుమ్ ఖుద్ బాహర్ నికల్ కర్ ఉన్కే పాస్ ఆజాతే తో ఉన్కేలియే బెహ్తర్ హొతా. అల్లాహ్ బఖ్షేవాలా, బొహొత్ మెహెర్బాన్ హై.

يَا أَيُّهَا الَّذِينَ آمَنُوا إِن جَاءَكُمْ فَاسِقٌ بِنَبَإٍ فَتَبَيَّنُوا
أَن تُصِيبُوا قَوْمًا بِجَهَالَةٍ فَتُصْبِحُوا عَلَىٰ مَا فَعَلْتُمْ نَادِمِينَ

ఆస్తులను జప్తు చేసినా, 1914-1919 వరకు కోట్‌మార్టా గ్రామ నిర్బంధంలో ఉంచినా, 1920-1925 వరకు, 1932-1934 వరకు జైల్లో బంధించినా బ్రిటీష్ పాలకుల మీద అటు తన రచనల్లో అక్షరాగ్నులు, ఇటు ప్రసంగాల్లో పిడుగులు దట్టించి ప్రయోగించిన 'జమీందార్' పత్రిక ఎడిటర్ **"మౌలానా జఫర్ అలీ ఖాన్"**కు మా సలాం. (1873-1956)

యా అయ్యుహల్లజీన ఆమనూ ఇన్ జాఅకుమ్ ఫాసికుమ్ బనబఇమ్ ఫతబయ్యనూ అన్ తుసీబూ కౌమమ్ బిజహాలతిన్ ఫతుస్బిహూ అలా మా ఫఅల్తుమ్ నాదిమీన్

అయ్ ఈమాన్ వాలో ! అగర్ కోయీ ఫాసిఖ్ తుమ్‌హారే పాస్ కోయీ ఖబర్ లేకర్ ఆయే, తో అచ్ఛీ తరహ్ తహ్‌కీక్ కర్లియూ కరో. కహీ ఐసా నా హెూ కే తుమ్ నాదానీ సే కుఛ్ లోగోం కో నుఖ్‌సాన్ పహుంచా బైఠో ఔర్ ఫిర్ అప్నే కియే పర్ పఛ్‌తావో...

ఇస్ ఆయత్ కే షానే నుజూల్ మే హాఫిజ్ ఇబ్నె జరీర్ (రహ్మ) ఔర్ దూస్రే ముఫస్సిరీన్ నే ఏక్ వాఖియా నఖల్ కియా హై కే హారిత్ వలీద్ బిన్ ఉక్బా (రజియల్లాహు అన్‌హు) కో హుజూర్ ఎ అఖ్‌దస్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే కబీల ఎ బనూ ముస్తలిక్ కే పాస్ జకాత్ వసూల్ కర్నే కేలియే భేజా థా. జబ్ యే ఉన్కీ బస్తీ కే ఖరీబ్ పహుంచే తో వో లోగ్ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ కే భేజే హువే ఏల్చీ కే ఇస్తెక్‌బాల్ కేలియే బడీ తాదాద్ మే బస్తీ కే బాహర్ జమా హెూగయే. వలీద్ బిన్ ఉక్బా రజియల్లాహు అన్హ్ యే సమ్‌ఝె కే యే లోగ్ లడాయీ కేలియే బాహర్ నికల్ ఆయే హైం. బాజ్ రివాయాత్ మే యే భీ మజ్‌కూర్ హై కే ఉన్కే ఔర్ బనూ ముస్తలిక్ కే దర్మియాన్ జాహిలియ్యత్ కే జమానే మే కుఛ్ దుష్మనీ భీ థీ. ఇస్లియే హారిత్ వలీద్ రజియల్లాహు అన్‌హు కో యే ఖత్రా హువా కే వో లోగ్ ఉస్ పురానీ దుష్మనీ కీ బినా పర్ ఉన్ సే లడ్నే కేలియే నికల్ ఆయే హైం. చునాన్చే వో బస్తీ మే దాఖిల్ హెూనే కే బజాయే వహీం సే వాపస్ లౌట్‌గయే. ఔర్ జాకర్ ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ సే అర్జ్ కియా కే బనూ ముస్తలిక్ కే లోగోం నే జకాత్ దేనే సే ఇన్‌కార్ కర్దియా హై ఔర్ లడాయీ కేలియే నిక్లే హువే హైం. ఆప్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే హారిత్ ఖాలిద్ బిన్ వలీద్ రజియల్లాహు అన్‌హు కో ముకర్రర్ ఫర్మాయా కే వాఖియే కీ తెహ్‌కీక్ కే బాద్ అగర్ వాఖయీ ఉన్ లోగోం కీ సర్‌కషీ సాబిత్ హెూ తో ఉన్ సే జిహాద్ కరేం. బాద్ మే పతా చలా కే వో లోగ్ ఇస్తెక్‌బాల్ కేలియే జమా హువే థే ఔర్ ఉన్‌హెూనే జకాత్ దేనే సే ఇన్‌కార్ నహీ కియా. ఉస్ పర్ యే ఆయత్ నాజిల్ హుయీ. ఇన్ రివాయాత్ కీ బినా పర్ బాజ్ హజరాత్ నే యే ఫర్మాయా హై కే ఆయత్ మే జో ఫాసిఖ్ కా లఫ్జ్ ఇస్తెమాల్ హువా హై ఉస్సే ముఆద్ హారిత్ వలీద్ బిన్ ఉక్బా రజియల్లాహు అన్‌హు హైం. ఫిర్ ఉస్ పర్ జో ఇష్కాల్ హెూతా హై కే ఏక్ సహాబీ కో ఫాసిఖ్ కరార్ దేనా బజాహిర్ అదాలతే సహాబా కే మునాఫీ హై. ఉస్కా యే జవాబ్ దియా హై కే బాజ్ సహాబా సే గునాహ్ సర్‌జద్ హువే హైం లేకిన్ అల్లాహ్ తఆలా నే ఉన్హే తౌబా కీ తౌఫీఖ్ అతా ఫర్మాదీ. ఇస్‌లియే బహైసియతే మజ్‌మూయీ ఉన్కీ అదాలత్ పర్ కోయీ అసర్ నహీ పడ్‌తా. లేకిన్ హఖీఖత్ యే హై కే ఇస్ వాఖియే కే బయాన్ మే జో రివాయతేం ఆయీ హైం అవ్వలన్ వో సనద్ కే ఏతెబార్ సే మజ్‌బూత్ నహీ హైం. ఔర్ ఉన్మే తఆరుజ్ ఔర్ ఇఖ్తెలాఫ్ భీ పాయాజాతా హై. దూస్రే ఉస్ వాఖియే కీ బినా పర్ హారిత్ వలీద్ రజియల్లాహు అన్‌హు కో ఫాసిఖ్ కరార్ దేనే కీ కోయీ మాకూల్ వజహ్ భీ సమఝ్ మే నహీ ఆతీ. క్యూం కే ఇస్ వాఖియే మే ఉన్‌హెూనే జాన్ బూఝ్ కర్

మతం ఆధారంగా ప్రజల విభజన లక్ష్యంగా చేసుకుని లుధియానా రైల్వే స్టేషన్‌లో 'హిందూ వాటర్' 'ముస్లిం వాటర్' అంటూ వేర్వేరు నీటి కుండలను ఆంగ్ల అధికారులు ఏర్పాటు చేయగా వందలాది హిందూ ముస్లిం సిక్కు సోదరులను కలుపుకుని స్వయంగా ఆ నీటి కుండలను పగలగొట్టి అరస్టుకు గురైన "మౌలానా హబీబురహ్మాన్ లుధియానవీ"కు మా సలాం. (1892-1956)

కోయీ ఝూట్ నహీ బోలా. బల్కే జో కుఛ్ కియా గలత్ ఫెహ్మీ కీ వజహ్ సే కియా జిస్కీ వజహ్ సే కిసీ కో ఫాసిఖ్ నహీ కహా జాసక్తా. ఇస్‌లియే బజాహిర్ ఐసా మాలూమ్ హోతా హై కే జబ్ హజ్రత్ వలీద్ రజియల్లాహు అన్‌హు బస్తీ కే ఖరీబ్ పహుంచే ఔర్ ఖబీలే కే లోగ్ బడీ తాదాద్ మే వహా జమా హోరహే థే తో కిసీ షరీర్ ఆద్మీ నే ఉన్ సే యే కహా హోగా కే యే లోగ్ ఆప్ సే లడ్నే కేలియే నిక్లే హై. ఉస్ షరీర్ ఆద్మీ కో ఆయత్ మే ఫాసిఖ్ కరార్ దియా గయా హై. ఔర్ హజ్రత్ వలీద్ రజియల్లాహు అన్‌హు కో యే తంబీహ్ కీ గయీ హై కే తన్‌హా ఉస్ షరీర్ ఆద్మీ కీ ఖబర్ పర్ భరోసా కర్కే కోయీ ఇక్‌దామ్ కర్నే కే బజాయే పెహ్లే ఉస్ ఖబర్ కీ తెహ్‌కీక్ కర్నీ చాహియే థీ. ఇస్ ఖయాల్ కీ తాయీద్ ఏక్ రివాయత్ సే భీ హోతీ హై జో హాఫిజ్ ఇబ్నె జరీర్ (రహ్మ) నే నకల్ కీ హై. ఔర్ ఉస్మే యే అల్‌ఫాజ్ హై "ఫహదసహుష్ షైతాను అన్నహుమ్ యురీదూన కత్లహు" (తఫ్‌సీర్ ఇబ్నె జరీర్ 22: 286) యానీ షైతాన్ నే ఉన్హే యే బతాయా కే వో లోగ్ ఉన్హే కతల్ కర్నా చాహ్తే హై. జాహిర్ యహి హై కే షైతాన్ నే కిసీ ఇన్‌సాన్ కీ షకల్ మే ఆకర్ ఉన్హే యే ఝూటీ ఖబర్ దీ హోగీ. ఇస్‌లియే ఆయత్ కే లఫ్జ్ "ఫాసిఖ్" కో ఖ్వామఖా ఏక్ సహాబీ పర్ చస్పా కర్నే కీ క్యా జరూరత్ హై. జబ్కే ఉన్‌హోనే జో కుఛ్ కియా గలత్ ఫెహ్మీ మే కియా. ఇస్కే బజాయే ఉసే ఉస్ ముఖ్‌బిర్ పర్ చస్పా కర్నా చాహియే జిస్నే హజ్రత్ వలీద్ రజియల్లాహు అన్‌హు కో యే గలత్ ఖబర్ దీ థీ.

బహర్ హాల్ ! వాఖియా కుఛ్ భీ హో, ఖుర్‌ఆనే కరీమ్ కా ఉస్లూబ్ యే హై కే ఉస్కీ ఆయతే చాహే కిసీ ఖాస్ మౌఖే పర్ నాజిల్ హుయీ హో, అక్సర్ ఉన్కే అల్‌ఫాజ్ ఆమ్ హోతే హై. తాకే ఉన్ సే ఏఖ్ ఉసూలీ హుకుమ్ మాలూమ్ హో సకే. చునాన్ చే యే ఏక్ ఆమ్ హుకుమ్ హై కే కిసీ ఫాసిఖ్ కీ ఖబర్ పర్ బగైర్ తెహ్‌ఖీఖ్ ఏతెమాద్ నహీ కర్నా చాహియే. ఖాస్ తౌర్ పర్ జబ్ ఉస్ ఖబర్ కే నతీజే మే కిసీ కో కోయీ నుఖ్‌సాన్ పహుంచ్ సక్తా హో.

- భారత జాతీయ్య కాంగ్రెస్ సభ్యత్వం స్వీకరించి చురుకుగా కార్యక్రమాలను నిర్వహిస్తూ, సభావేదికల మీద తాను కన్పించకుండా సభాకార్యక్రమాలను అతి నేర్పుతో నిర్వహిస్తూ గాంధీజీ చే 'స్టేజ్ మేనేజర్'గా ప్రశంసలందుకున్న,
- భారత జాతీయ్య కాంగ్రెస్ ఏ కార్యక్రమానికి పిలిపునిచ్చినా నిర్వహణ ఖర్చు మొత్తాన్ని తాను భరిస్తూ కర్యక్రమాలలో చురుకుగా పాల్గొన్న,
- మహాత్ముని పిలుపు మేరకు 'తిలక్ స్వరాజ్ ఫండ్' కోసం తాను బ్లాంక్ చెక్ ఇవ్వడమే కాకుండా సహచర వ్యాపారులచే భారీ విరాళాలు ఇప్పించిన,
- ఖిలాఫత్ కమిటీ కి లక్ష రూపాయిల విరాళం ఇవ్వడంతోపాటు తన బంగ్లా "సోభాని విల్లా" ను రాసిచ్చేసిన,
- గాంధీజీ మరియు ఇతర నేతలు నిర్వహించే కార్యక్రమాలన్నిటికీ కావలసిన ఆర్థిక సహాయాన్ని అందిచడం ఆంగ్లేయాధికారులకు కంటగింపు కావడంతో ఆంగ్ల ప్రభుత్వం చేపట్టిన ఆగ్రహ చర్యల ఫలితంగా ఒక్కసారిగా మూడు కోట్ల నలభై లక్షల భారీ నష్టాన్ని చవిచూసిన,
- 'ప్రముఖ దేశభక్తుడ్ని దేశం కోల్పోయింది" అంటూ గాంధీజీచే నివాళులందుకున్న

"మొహమ్మద్ ఉమర్ సోభాని"కు మా సలాం. (1890-1926)

దర్సే హదీస్

నరమీ మిజాజీ

ఔర్ దురుష్తీ ఖూబీ

రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే అఖ్లాఖ్ కే సిలసిలే మే జిన్ బాతోం పర్ ఖాస్ తౌర్ సే జోర్ దియా హై ఔర్ ఆప్ కీ అఖ్లాఖీ తాలీమ్ మే జిన్కో ఖాస్ అహ్మియత్ హాసిల్ హై ఉన్మే సే ఏక్ యే భీ హై కే ఆద్మీ కో చాహియే కే వో లోగోం కే సాథ్ నర్మీ సే పేష్ ఆయే. ఔర్ దురుష్తీ ఔర్ సఖ్తీ కా రవయ్యా ఇఖ్తియార్ నా కరే. ఇస్ సిలసిలే మే ఆప్ కే చంద్ ఇర్షాదాత్ యహాం పర్ పఢియే...

★ హజ్రత్ ఆయిషా సిద్దీఖా రజియల్లాహు అన్హా సే రివాయత్ హై కే రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే ఫర్మాయా కే అల్లాహ్ తఆలా ఖుద్ మెహెర్బాన్ హై (నర్మీ ఔర్ మెహెర్బానీ కర్నా ఉస్కీ జాతీ సిఫత్ హై) ఔర్ నర్మీ ఔర్ మెహెర్బానీ కర్నా ఉస్కో మెహ్బూబ్ భీ హై (యానీ ఉస్కో యే బాత్ పసంద్ హై కే ఉస్కే బందే భీ ఆపస్ మే నర్మీ ఔర్ మెహెర్బానీ కా బర్తావ్ కరేం) ఔర్ నర్మీ పర్ వో ఇత్నా దేతా హై జిత్నా కే దురుష్తీ ఔర్ సఖ్తీ పర్ నహీ దేతా. ఔర్ జిత్నా కే నర్మీ కే సివా కిసీ చీజ్ పర్ భీ నహీ దేతా. (ముస్లిం)

తషీరీహ్:

బాజ్ లోగ్ అప్నే మిజాజ్ ఔర్ ముఆమలా ఔర్ బర్తావ్ మే సఖ్త్ హోతే హైం ఔర్ బాజ్ లోగ్ నర్మ్ ఔర్ మెహెర్బాన్. ఔర్ హఖీఖత్ సే నావాకిఫ్ లోగ్ సమఝ్తే హైం కే సఖ్త్ గీరీ సే ఆద్మీ వో హాసిల్ కర్లేతా హై జో నర్మీ సే హాసిల్ నహీ కర్సక్తా. గోయా ఐసే లోగోం కే ఖయాల్ మే సఖ్త్ గీరీ 'కార్ బరారీ' కా వసీలా ఔర్ మఖాసిద్ మే కామియాబీ కీ కుంజీ హై. రసూలుల్లాహ్ సల్లల్లాహు అలైహి వసల్లమ్ నే ఇస్ ఇర్షాద్ మే ఇస్ గలత్ ఖయాల్ కీ భీ ఇస్లాహ్ ఫర్మాయీ హై.

సబ్ సే పెహ్లే తో ఆప్ నే నర్మ్ ఖూయీ కీ అజ్మత్ ఔర్ రిఫ్అత్ యే బయాన్ ఫర్మాయీ కే వో అల్లాహ్ తఆలా కీ జాతీ సిఫత్ హై. ఉస్కే బాద్ యే ఫర్మాయా కే అల్లాహ్ తఆలా కో యే మెహ్బూబ్ హై, కే ఉస్కే బందోం కా బాహమీ మామలా ఔర్ బర్తావ్ భీ నర్మీ కా హెూనా. ఫిర్ ఆఖిర్ మే ఆప్ నే ఫర్మాయా కే మఖాసిద్ కా పూరా హెూనా నా హెూనా ఔర్ కిసీ చీజ్ కా మిల్నా నా మిల్నా తో అల్లాహ్ తఆలా హీ కీ మషియ్యత్ పర్ మౌకూఫ్ హై. జో కుఛ్ హెూతా హై ఉసీ కే ఫైస్లే ఔర్ ఉసీ కీ మషియ్యత్ సే హెూతా హై. ఔర్ ఉస్కా కానూన్ యే హై కే వో నర్మీ పర్ ఇస్ ఖదర్ దేతా హై జిస్ ఖదర్ కే సక్తీ పర్ నహీ దేతా. బల్కే నర్మీ కే ఇలావా కిసీ చీజ్ పర్ బీ అల్లాహ్ తఆలా ఇత్నా నహీ దేతా జిత్నా కే నర్మీ పర్ దేతా హై. ఇస్లియే అప్నే మనాఫే ఔర్ మసాలెహ్ కే నుక్తే నజర్ సే భీ అప్నే తాల్లుఖాత్ ఔర్ ముఆమలాత్ మే ఆద్మీ కో నర్మీ ఔర్ మెహెర్బానీ హీ కా రవయ్యా ఇఖ్తియార్ కర్నా చాహియే. దూస్రే

